జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 27, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో..

# జయహో "మహానాడు"









## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

## మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో

బోడేపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 27, ఆగస్టు 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## బాబు, లోకేష్ చొరవతోనే
# 12 పారిశ్రామిక పార్కులు

- ఇటీవలి బాబు,లోకేష్ ఢిల్లీ పర్యటన ఆంతర్యం అదేనా?
- ఏపీకి మాత్రమే ఇస్తే రాజకీయం దుమారం
- అందుకే మిగిలిన రాష్ట్రాలకూ 12 పార్కులు
- ఈ వారం ప్రారంభంలోనే ఆమోదం?
- బిజినెస్ స్టాండర్డ్ పత్రిక నివేదిక



ఢిల్లీ,మహానాడు:
బిజినెస్ స్టాండర్డ్ పత్రిక అదిరేటి కబురు అందించింది. కేంద్ర మంత్రివర్గం బీహార్, ఆంధ్ర, పంజాబ్‌లో 12 పారిశ్రామిక పార్కుల కోసం రూ.25,000 మిగతా.. 2లో




# కాంగ్రెస్ పక్కలో 'కర్నాటక బాంబు'!

- పేలుతున్న వాల్మీకి స్కామ్
- తెలంగాణకు పాకిన 45 కోట్ల 'కట్టల'పాములు
- మిగిలిన 44 కోట్లు ఆంధ్రా కాంగ్రెస్‌కేనా?
- 9 హైదరాబాద్ కంపెనీల ఖాతాలకు కర్నాటక సొమ్ము
- రంగంలోకి దిగిన ఈడీ, సిట్
- ఇప్పటికే కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు నోటీసు
- రేవంత్‌కూ నోటీసులు తప్పవన్న కాంగ్రెస్ మంత్రి సతీష్
- సిద్ధరామయ్యను తప్పిస్తే రేవంత్ సర్కారు కూలుతుందంటూ సతీష్ సంచలన వ్యాఖ్యలు
- కుంభకోణంపై తెల్లమొఖం వేస్తున్న తెలంగాణ మీడియా
- కేటీఆర్ బయటపెట్టేంత వరకూ సోయి లేని తెలంగాణ మీడియా
- హైదరాబాద్‌లో ఈడీ దాడులు చేసినా వార్తలు రాయని వైనం

(మార్తి సుబ్రహ్మణ్యం)

కర్నాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.. ఈపేరు కొద్దిరోజుల వరకూ కర్నాటకలో కూడా వాల్మీకి కులస్తులకు తప్ప, ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ అందులో జరిగిన 187 కోట్ల కుంభకోణం బయటపడటంతో అంతా అటు వైపే చూస్తున్నారు. మరి కర్నాటకలో జరిగిన కుంభకోణం పంచాయితీ తెలంగాణకు ఏం సంబంధం అనే కదా అందరి అనుమానం?
యస్. కర్నాటకలో పాకటం మొదలైన వాల్మీకి 'కట్టల' పాము.. ఎన్నికల ముందు తెలంగాణ-ఏపీలోలో కుబుసం చెరిసగం విడిచింది. ఆ పాము మోసుకొచ్చిన 45 కోట్ల రూపాయల బాంబు ఇప్పుడు తెలంగాణలో బాంబులా పేలుతోంది. అది ఇప్పుడు.. కర్నాటక కాంగ్రెస్ మంత్రి సతీష్ భాషలో చెప్పాలంటే.. సీఎం రేవంత్‌రెడ్డి సీటుకు ఎసరు తెచ్చేలా మారింది.


ఈ కుంభకోణంపై విచారణకు కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు నోటీసులిచ్చినట్లే.. రేపోమాపో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికీ నోటీసులొస్తాయంటూ స్వయంగా కాంగ్రెస్ మంత్రి సతీష్ జార్కిహోళి చేసిన ప్రకటన, తెలంగాణ కాంగ్రెస్‌లో కలకలం రేపేందుకు కారణమయింది. అయితే కర్నాటకలో పేలిన వాల్మీకి బాంబు పేలుడు తెలంగాణ వరకూ మిగతా.. 4లో

## లైఫ్ మిషన్‌లో ఒకే ఒక్కడు..
# చంద్రబాబు నాయుడు

- లైఫ్ మిషన్‌లో తెలుగు రాష్ట్రాలు భేష్
- గ్లోబల్ ఛార్జ్ దిశగా భారత్ వడివడిగా అడుగులు
- ఎనర్జీ ఎఫిషియన్సీ, ఇంట్రిగ్రేషన్ ఆఫ్ మిషన్‌లైఫ్‌కు సమగ్రవిధానం
- 2070 నాటికి కర్బన ఉద్గారాల్ని సున్నాకు తీసుకురావడమే ముందున్న లక్ష్యం
- లైఫ్ మిషన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు
- ఇంధన సామర్థ్యానికి కీలక గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్
- చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్(సీఐసీ) హీరాలాల్ సమారియా
- ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన బీఈఈ




విజయవాడ,
దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలు ప్రతిష్టాత్మకమైన, పర్యావరణహిత జీవన విధానాల కోసం మిషన్‌లైఫ్‌లో భాగస్వామ్యం కావాలని చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (సీఐసీ) హీరాలాల్ సమారియా పిలుపునిచ్చారు. వాతావరణ మార్పుల్ని నియంత్రించే ప్రతిష్టాత్మక లక్ష్యాల్ని




చేరుకునేందుకు భారత్ కీలక పురోగతి సాధించింది. ఇందులో భాగంగా మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని అమలు చేయడానికి సమగ్ర విధానాన్ని అవలంబించడం అభినందనీయమన్నారు.

భారత్ నేతృత్వంలో తీసుకుంటున్న ఈ చొరవ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రజలు, వ్యవస్థల్ని భాగస్వామ్యం చేస్తోందన్నారు. మిషన్‌లైఫ్‌ని ప్రపంచ ప్రజా ఉద్యమంగా మారుస్తూ ఉన్నత లక్ష్యాల వైపు దూసుకెళ్లడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 2030 నాటికి ఒక బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించడం అనే కీలక లక్ష్యాన్ని చేరుకునేందుకు భారత్ నిబద్ధతతో వ్యవహరిస్తోందని అన్నారు. ఈ చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు గుర్తింపు లభించిందన్నారు.

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక రంగాల్లో విధులు నిర్వర్తించిన, విద్యుత్ రంగంలో అపారమైన అనుభవం మిగతా.. 2లో



అంతరిక్షంలో సునీతకు ఏమైంది?

10లో



వైసీపీ పాలనలో ప్రతి పల్లెలో భూ కబ్జాలే....

5లో



ప్రజలు ఎల్ఆర్ఎస్ ఒక్క రూపాయి కట్టొద్దు

4లో



కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి

10లో

## సల్కం చెరువులో ఉన్న ఓవైసీ భూములను
# కూల్చే దమ్ముందా?

- ఒవైసీ కాలేజీని కూల్చే దమ్ముందా?
- దమ్ము ధైర్యం ఉంటే ఓల్డ్ సిటీ నుంచి కూల్చివేతలు ప్రారంభించాలి
- మీ బుల్డోజర్లకు పాతబస్తీ వెళ్లడానికి డీజిల్ లేదా?
- ఆ అక్రమ కట్టడాలు కమీషనర్ గారికి కనిపిస్తలేవా?
- దమ్ము, ధైర్యం ఉంటే పాతబస్తీ చెరువుల కబ్జాల నుంచి విముక్తి చేయండి
- 13వేల నిర్మాణాలను కూలగొట్టే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి ఉందా?
- దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల పట్ల చర్యలేవీ?
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2లో



## పోలీసుల అదుపులో
# వైకాపా నేత కొల్లం గంగిరెడ్డి

అన్నమయ్య జిల్లా,మహానాడు:
వైకాపా నేత, అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డిని అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైల్వేకోడూరులోని లక్ష్మీ థియేటర్కు సంబంధించిన స్థల వివాదం కేసులో అతడిని ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం థియేటర్ వద్ద గొడవ జరిగింది. ఈ విషయంలో థియేటర్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, విచారణలో భాగంగా కొల్లం గంగిరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో సోమవారం గంగిరెడ్డి అనుచరులు థియేటర్ వద్ద గొడవకు దిగారు.

సోమవారం సాయంత్రం దాదాపు గంట పాటు రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్లో గంగిరెడ్డిని మిగతా.. 2లో

- మెయిన్స్‌లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందజేస్తాం
- మా ప్రాధాన్యం విద్యా, ఉద్యోగాలు.... వ్యవసాయం, రైతు సంక్షేమం
- రాబోయే ఒలింపిక్స్‌లో రాష్ట్ర యువత పతకాలు సాధించేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు వీసీలు, ప్రొఫెసర్ల నియామకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సివిల్స్ మెయిన్స్‌కు క్వాలిఫై అయిన 135 మందికి రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత



# మీ లక్ష్యం సివిల్స్ ఎంపికే కావాలి

హైదరాబాద్,మహానాడు:
ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని, కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు.

కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన అంశం నిరుద్యోగమేనని, నిరుద్యోగులు, విద్యార్థుల ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీతో కలిపి మరో 35 వేల ఉద్యోగాల కల్పనకు నోటిఫికేషన్లు ఇచ్చి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం తెలంగాణలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. వసతి గృహాలను అద్దె భవనాల్లో నిర్వహించారని, వందల మంది విద్యార్థులుంటే ఒకట్రెండు బాత్‌రూంలతో సరి పెట్టారని మండిపడ్డారు. తాము మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతిగృహాలన్నీ ఒకే కాంపౌండ్‌లో ఉండేలా, 20 నుంచి 25 ఎకరాల్లో రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ పేరుతో నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇందుకోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. మేం కేంబ్రిడ్జిలో, ఆక్స్‌ఫర్డ్‌లో, ఉస్మానియాలో చదువుకున్నామని, వాటిలో చదువుకున్నవారు గర్వంగా చెప్పుకుంటారని, భవిష్యత్‌లో తాము ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్నామని విద్యార్థులు చెప్పుకునేలా వాటిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మన విద్య సర్టిఫికేట్లకే పరిమితమవుతోందని, వేలాది మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు వారిలో ఉండడం లేదని, మరోవైపు కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న వారు లభించక సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 27, ఆగస్టు 2024


# లైఫ్ మిషన్‌లో ఒకేఒక్కడు.. చంద్రబాబు నాయుడు

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్న అధికారి సమరియా. ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్యం, నీటి యాజమాన్య పద్ధతులకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తి కోసం క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాప్-26లో ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం లైఫ్ మిషన్‌లో అన్ని వర్గాల ప్రజల్నీ భాగస్వాములు చేసే క్రమంలో జాతీయ, ప్రపంచ స్థాయి నిపుణులతో సంప్రదింపులు చేయడంలో భాగంగా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ దక్షిణాది రాష్ట్రాలు, యూటీల సలహాదారు, లైఫ్ మిషన్ నోడల్ ఆఫీసర్(సౌత్) ఎ.చంద్రశేఖర్‌రెడ్డి సమారియాతో ఢిల్లీలో భేటీ అయ్యారు.

లైఫ్ మిషన్ ఆవశ్యకత, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దక్షిణాది రాష్ట్రాల్లో అవలంబిస్తున్న విధానాలు, అనుసరిస్తున్న కమ్యునికేషన్ వ్యూహాల్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, విద్యుత్ మంత్రిత్వ శాఖలు చేస్తున్న నిరంతర కృషిని సీఐసీ అభినందించారు.

ఈ చొరవ కారణంగానే 2022-23 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన మైలురాళ్లని అధిగమించినట్లు మీడియా అడ్వైజర్ వివరించారు. దేశ వ్యాప్తంగా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఆధ్వర్యంలో రూ.1,94,320 కోట్ల విలువైన 306 బిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఆదాని స్టేక్‌హోల్డర్స్ చేయగలిగారన్నారు. ఇది 24.68 మిలియన్ టన్నుల చమురు ఆదా(ఎంటీవోఈ)కు సమానం. ఈ తరహా చొరవతో ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభిస్తోందన్నారు.

### బీఈఈ సూపర్ పెర్ఫార్మెన్స్..

లైఫ్ మిషన్ కార్యక్రమంతో దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణ పరిరక్షణకు బీఈఈ చేస్తున్న కృషిని సమారియా అభినందించారు. ముఖ్యంగా పెర్ఫార్మ్, అచీవ్ - ట్రేడ్ (ప్యాట్) పథకం సైకిల్-1లో జాతీయ ఇంధన పొదుపు 8.67 ఎంటీఓఈగా ఉందనీ.. 31 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాల్ని తగ్గించిందన్నారు. ప్యాట్ సైకిల్-2లోనూ అద్భుత ఫలితాలు బీఈఈ సాధించగలిగింది. ఈసారి ఏకంగా 14.08 ఎంటీవోఈ పొదుపుతో పాటు 68.43 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు నియంత్రించడంలో కీలక పాత్ర పోషించిందని సమారియా ప్రశంసించారు.

### లైఫ్(మిషన్)లో ఒకే ఒక్క సీఎం..

లైఫ్‌మిషన్ అమలులో దక్షిణాది రాష్ట్రాలు, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాలు చేస్తున్న కృషిని హీరాలాల్ సమారియా కొనియాడారు. కేవలం మూడు నెలల క్రితం నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు వాతావరణ మార్పుల నివారణకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమన్నారు.

ఇందులో భాగంగా.. బీఈఈ లైఫ్ మిషన్ పోస్టర్‌ని తొలిసారిగా తానే స్వయంగా ఆవిష్కరించడం.. ముఖ్యమంత్రి దార్శినికతకు నిదర్శనమన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల్ని పెంచేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంధన సామర్థ్య ప్రయత్నాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య భూమిక పోషిస్తోంది.

అదే విధంగా ప్రపంచంలో అతి పెద్ద మహా నగరాల్లో ఒకటిగా భాసిల్లుతున్న హైదరాబాద్ మహా నగరంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఆధ్వర్యంలో భవనాల్లో భారీ ఎత్తున విద్యుత్ పొదుపు సాధించేందుకు ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్(ఈసీబీసీ) అమలు, రవాణా రంగంలో కాలుష్య నియంత్రణకి ఉద్దేశించిన ఎలక్ట్రిక్ వాహనాల(ఈ-మొబిలిటీ) ప్రోత్సహించడంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. 2030 నాటికి ఏపీలో 6.68 ఎంటీవోఈ ఇంధన పొదుపు లక్ష్యాల్ని బీఈఈ నిర్దేశించింది. ఈ సందర్భంగా స్టేట్ డిజిగ్నేటెడ్ ఏజెన్సీ (ఏపీఎస్ఈసీఎం) చేస్తున్నకృషిని అభినందించారు.

### ఎనర్జీ ఎఫిషియన్సీలో భారత్.. ఓ గ్లోబల్ లీడర్

2030కి ముందు 887 మిలియన్ టన్నుల ప్రొజెక్టెడ్ కర్బన ఉద్గారాల్ని తగ్గించేందుకు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఏర్పాటు చేసుకున్న రోడ్ మ్యాప్‌తో ఇంధన సామర్థ్యంలో భారత్.. గ్లోబల్ లీడర్‌గా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడంలోనూ, పర్యావరణ మార్పులను పరిష్కరించడంలో 50% పైగా సహకారం భారత్ అందించింది.

బీఈఈ నివేదిక, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఎనిమిది బిలియన్ల మందిలో కేవలం ఒక బిలియన్ మంది లైఫ్ మిషన్ కార్యక్రమాలు, పర్యావరణ అనుకూల చర్యల్ని తమ దైనందిక జీవితంలో అవలంబిస్తే.. 20 శాతం వరకూ కర్బన ఉద్గారాలు తగ్గించవచ్చని సీఐసీ సమారియా గుర్తు చేశారు.

### అద్భుత విజయాలు సాధించిన ఆంధ్రప్రదేశ్

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బీఈఈ, ఈఈఎస్ఎల్ ప్రవేశపెట్టిన అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమల్లో ఏపీ అగ్రగామిగా నిలిచింది. ఉజాలా పథకం ద్వారా 20141-15 నాటికే అందరికీ ఎల్ఈడీ బల్బులు అందు బాటులోకి తీసుకురావడం, స్ట్రీట్ లైటింగ్ నేషనల్ ప్రోగ్రామ్ (ఎస్ఎల్ఎన్‌పీ), అగ్రికల్చర్ డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ (ఏజీడీఎస్ఎం), ఈ-మొబిలిటీ తదితర కార్యక్రమాలు ఆంధ్ర ప్రదేశ్‌లో సమర్థవంతంగా అమలయ్యాయి.

ఆయా కార్యక్రమాల్లో ఇతర రాష్ట్రాలు, ప్రధాన నగరాలకు ఏపీ ఆదర్శంగా నిలిచింది. 2014లో హుద్‌హుద్ ధాటికి అతలాకుతలమైన విశాఖ మహా నగరంలో ఎస్ఎల్ఎన్‌పీ పథకంలో ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద స్ట్రీట్‌లైటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో 95,000కి పైగా సంప్రదాయ వీధిలైట్ల స్థానంలో ఇంధన సమర్థవంతమైన ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జీవీఎంసీ విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోగలిగింది.

ఈ ప్రాజెక్ట్ ఇంధన వినియోగంలో 50% వరకూ తగ్గుముఖం పట్టింది. కనెక్టెడ్ లోడ్‌లో 7.9 మెగావాట్ల నుంచి 3.9 మెగావాట్లకు తగ్గడమే కాకుండా.. కార్పొరేషన్‌కు ఏటా దాదాపు 4.7 మిలియన్ డాలర్ల వార్షిక వ్యయం ఆదా చేయగలిగింది. ఇదే స్ఫూర్తితో 2019 నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మునిసిపాలిటీలు, పంచాయతీలలో దాదాపు 29 లక్షల ఎల్ఈడీ వీధిలైట్లు పునరుద్ధరిస్తూ.. దేశంలో ఎస్ఎల్ఎన్‌పీ పథకంలో ఇతర రాష్ట్రాలకు ఏపీ రోల్‌మోడల్‌గా నిలిచింది. ఇంధన సామర్థ్యంలో ఏపీ సాధించిన విజయాలకు సంబంధించిన సక్సెస్ స్టోరీల సమగ్ర నివేదికని ఏపీ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోని ఎస్ఈసీఎం ఎస్‌డీఏ సహకారంతో రూపొందిస్తున్నట్లు బీఈఈ దక్షిణాది రాష్ట్రాలు, యూటీ మీడియా సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి సమారియాకు వివరించారు.

ఈ నివేదికతో పాటు తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు తదితర దక్షిణాది రాష్ట్రాల సక్సెస్ స్టోరీల్ని ఇతర ప్రాంతాలకు అందించనున్నట్లు వెల్లడించారు. ఇటీవల బీఈఈ, ఎస్ఈసీఎం అధికారులతో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సమీక్షించిన ఏపీ ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్.. బీఈఈ లక్ష్యాలను చేరుకోవడానికి, వినియోగదారులకు ఇంధన సామర్థ్య ఫలాలను అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బీఈఈ నుంచి అందిన ఆర్థిక సహకారంతో, ఎస్ఈసీఎం రాష్ట్రంలోని విద్యా సంస్థలలో సుమారు 1,000 ఇంధన సామర్థ్య క్లబ్‌లను స్థాపించిందని తెలిపారు.

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఇంధన ఆదాలో ఈఈఎస్ఎల్ సాధించిన విజయాల వివరాల్ని ఓసారి పరిశీలిస్తే...స్ట్రీట్‌లైట్ నేషనల్ ప్రోగ్రామ్(ఎస్ఎల్ఎన్‌పీ)లో..

పొదుపు ఫలితాలు భారత్‌లో ఏపీలోవార్షిక విద్యుత్ ఆదా 8989.66 మిలియన్ కిలోవాట్స్ 1980 మిలియన్ కిలోవాట్స్ పీక్ డిమాండ్ తగ్గుదల 1498 మెగావాట్స్ 330 మెగావాట్స్ కర్బన ఉద్గారాల నియంత్రణ 6.19 మిలియన్ టన్నుల సీవో2 1.36 మిలియన్ టన్నుల సీవో2

### ఉజాలా పథకం ద్వారా...

### పొదుపు ఫలితాలు భారత్‌లో ఏపీలో

వార్షిక విద్యుత్ ఆదా 47882 మిలియన్ కిలోవాట్స్ 2863 మిలియన్ కిలోవాట్స్

వార్షిక వ్యయం ఆదా రూ.19153 కోట్లు రూ. 1145 కోట్లు

పీక్ డిమాండ్ తగ్గుదల 9586 మెగావాట్స్ 573 మెగావాట్లు

కర్బన ఉద్గారాల నియంత్రణ 3,87,84,253 టన్నుల సీవో2 33,18,461 టన్నుల సీవో2

# బాబు, లోకేష్ చొరవతోనే 12 పారిశ్రామిక పార్కులు

(మొదటిపేజీ తరువాయి..)

కోట్ల ప్యాకేజీని ఆమోదించనున్నదని పేర్కొంది. కేంద్ర మంత్రివర్గం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, కేరళ, ఇతర ప్రాంతాల్లో పెట్టనున్న కొత్త పారిశ్రామిక పార్కులకు ఆమోదం తెలపనున్నది.

ఈ ఆమోదం ఈ రాష్ట్రాల్లో పారిశ్రామిక వృద్ధి - ఆర్థిక అభివృద్ధిని గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. సుమారు రూ. 25,000 కోట్ల ఖర్చు చేయడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించనున్నదని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక పేర్కొంది.

ఈ కార్యక్రమాలు రూ. 1.5 ట్రిలియన్ పెట్టుబడులను ఆకర్షించగలవని నివేదిక పేర్కొంది. ఈ ప్రణాళికలో భాగంగా గృహ మరియు వాణిజ్య ప్రాంతాలతో కూడిన సగటు పారిశ్రామిక నగరాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ తయారీని పెంచడం, మరియు ఉపాధిని సృష్టించడం కోసం ప్రభుత్వానికి అనుకూలమైన వ్యూహంగా పేర్కొంది.

ఈ వారం ప్రారంభం లోనే ఆమోదం జరగవచ్చని భావిస్తున్నారు. గత నెలలో బడ్జెట్ ప్రసంగంలో కేంద్రమంత్రి వర్గం నిర్మల సీతారామన్ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో ఈ పార్కులను చేర్చడానికి చేసిన ప్రకటన తదుపరి చర్యలో భాగంగా ఈ ఆమోదం అని భావిస్తున్నారు.

ఇటీవలే చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో నిర్మల సీతారామన్, మోడీ, అమిత్ షా తదితరులను కలిసి వచ్చారు. తదుపరి లోకేశ్ కూడా కలిసి వచ్చారు. ప్రత్యేకంగా ఆంధ్రాకు మాత్రమే ఆమోదం తెలిపితే రాజకీయ దుమారం రేగుతుందని ఒకే సారి 12 పార్కులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు భావిస్తున్నారు.

# మీ లక్ష్యం సివిల్స్ ఎంపికే కావాలి

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించి దానికి పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహేంద్ర, శ్రీనివాసరాజులను ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా నియమించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నిపుణులను తయారు చేసేందుకు వీలుగా ఆ యూనివర్సిటీలో సిలబస్, శిక్షణ, నిర్వహణకు నిధుల సమీకరణ అంతా ఛైర్మన్,



వైస్ ఛైర్మన్, బోర్డు సభ్యులే చూసుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

స్కిల్ యూనివర్సిటీలో అన్ని సర్టిఫికేట్, డిప్లమో కోర్సులు ఉంటాయని, ఈ ఏడాది విద్యా సంవత్సరం వృథా కాకుండా 2 వేల మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

### దేశానికి తలమానికంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ

మొన్నటి ఒలింపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు పదుల సంఖ్యలో పతకాలు సాధిస్తే... 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం మాత్రం ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేదని, ఇది ఒక రకంగా మనకు అవమానకరమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో ఓ స్పోర్ట్స్ యూనివర్సిటీకి వెళ్లానని, ఆ యూనివర్సిటీలో శిక్షణ పొందిన వారు 19 పతకాలు సాధిస్తే, ఒక క్రీడాకారిణి ఏకంగా మూడు స్వర్ణ పతకాలు సాధించిందన్నారు.

రాబోయే ఒలింపిక్స్‌లో మన యువత పెద్ద సంఖ్యలో పతకాలు సాధించేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి రూపకల్పన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ యూనివర్సిటీ నుంచి అత్యధిక పతకాల సాధన ద్వారా తెలంగాణ దేశానికే తలమానికంగా నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### అన్నగా అండగా నిలుస్తా....

విద్యార్థులకు, విద్యా రంగానికి తాము ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నా కొందరు కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తుంటే పరీక్షలు వాయిదా వేయించాలని విద్యార్థులతో ఆందోళలతో చేయిస్తున్నారని మండిపడ్డారు. పోటీ పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం ఉండదని, కానీ వాటికి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో విద్యార్థులను రెచ్చగొట్టి, వారి ప్రాణాలు తీసి రాజకీయ లబ్ధి పొంది అధికారంలోకి వచ్చారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. పదేళ్ల పాటు ఉద్యోగ కల్పనను పట్టించుకోని వారు, తమ ఉద్యోగాలు పోగానే మళ్లీ విద్యార్థులను రెచ్చగొట్టే పనికి పూనుకున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పరీక్షల వాయిదా చేయాలంటూ విద్యార్థులను రెచ్చగొట్టే బావబామ్మర్ది వాళ్లే ఆమరణ దీక్ష చేయాలని సూచించానని ముఖ్యమంత్రి తెలిపారు.

పది, పదిహేను రోజుల్లోనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అన్నగా తాను అండగా నిలబడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయం ఇచ్చారు. కొందరి మాయమాటల ప్రభావంలో పడి నిరసనలు, ధర్నాలకు దిగొద్దని, కొందరి కుట్రలకు పావులుగా మారొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ప్రభుత్వం ఏం చెబుతోంది.. ఏం చేస్తోంది.. వాళ్లేం చెబుతున్నారు.. ఏం చేస్తున్నారనే దానిపై సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం దృష్టికి ఏ సమస్యలు తీసుకువచ్చినా సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### తెలంగాణ ప్రతిష్టను పెంచాలి...

ఎస్సై నియామకాలు చేపడితే సగం మంది ఉమ్మడి నల్గొండ నుంచే ఎంపిక అవుతున్నారని, అందుకు కారణం ముందుగా అక్కడి నుంచి ఎంపికైన వారి స్ఫూర్తేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం సివిల్స్ ప్రిలిమ్స్ పూర్తి చేసిన వారంతా మెయిన్స్‌కు, ఆ తర్వాత ఇంటర్వ్యూకు అర్హత సాధించాలని, అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో మనకంటే ఎంతో వెనుకబడిన బిహార్, రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.లక్ష పెద్ద మొత్తం కాకపోవచ్చని, కానీ ఈ ప్రభుత్వం మీ వెనుక ఉందనే ఆత్మవిశ్వాసం కల్పించడానికి భరోసా ఇస్తున్నామని తెలిపారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు, మెయిన్స్, ఇంటర్వ్యూ.. ఎంపిక వరకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనకు, మంత్రులకు తెలియజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటిని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

మీ ఎంపికలు మీ కుటుంబానికి, మీ ఊరుకు, మీ జిల్లాకే కాక తెలంగాణకు గర్వకారణమనే విషయం గుర్తుంచుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మీరు మా బిడ్డలనే విషయం తెలియజేయడానికే ఈ కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో సచివాలయంలోని తనను, సీతక్క వంటి వారినే రానివ్వలేదని, సచివాలయం గడీ కాదని.. మీరు దూరం నుంచి దీనిని చూసే పరిస్థితి రావద్దనే కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

గత ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా ఇటువంటి పనులు ఏం చేయలేదని తమ ప్రభుత్వ ప్రాధాన్యం విద్యా, ఉద్యోగాలు... వ్యవసాయం... రైతుసంక్షేమం అయితే... గతంలోని వారి ప్రాధాన్యత... ఫాంహౌస్‌లు..ఇతర కార్యక్రమాలని ముఖ్యమంత్రి విమర్శించారు. అనంతరం మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులు అందజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సింగరేణి పరిధి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, గండ్ర సత్య నారాయణరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ, ఖమ్మం, పెద్దపల్లి ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీ, సింగరేణి సీఎండీ బలరాం, సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సల్కం చెరువులో ఉన్న ఓవైసీ భూములను

# కూల్చే దమ్ముందా?

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలోని సమస్యలను పక్కదోవ పట్టించడానికి, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక హైడ్రా పేరుతో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే, సామాన్య ప్రజల మీద ప్రతాపం చూపించడం కాదు.. నిజంగా మీకు దమ్ము, ధైర్యం ఉంటే పాతబస్తీ చెరువుల కబ్జాల నుంచి విముక్తి చేయండని అడుగుతున్న.

కేవలం వారం, పది రోజుల్లోనే 49 ఎకరాలు రికవరీ చేసామని చెప్తున్నారు. రాష్ట్రంలోని లక్షల ఎకరాల్లో భూమి అన్యాక్రాంతం అయ్యిందని, కోట్ల బిల్డింగులు నిర్మాణం అయ్యాయని లెక్కలు చెప్తున్నారు. ఎప్పుడు రికవరీ చేస్తారో చెప్పాలి? కొంత మంది టార్గెట్‌గా హైడ్రా పని చేస్తుందనే అనుమానం వస్తోంది.

ఇంత హంగామా చేస్తున్న హైడ్రా అధికారులకు . సల్కం చెరువులో ఉన్న ఓవైసీ భూములను కూల్చే దమ్ముందా? ఆ అక్రమ కట్టడాలు కమీషనర్ గారికి కనిపిస్తలేవా? కమిషనర్‌కు కనిపించకుంటే నేను వచ్చి చూపిస్తా. మీ దగ్గర తగిన జేసీబీలు లేకుంటే నేనే పక్క రాష్ట్రం నుంచి తెప్పించి ఇస్తా. పాతబస్తీ చెరువుల కబ్జాల గురించి కమీషనర్ గారికి అవగాహన ఉందా?

పాతబస్తీ గుర్రం చెరువు, జల్ పల్లి చెరువు అక్రమ నిర్మాణాల వివరాలు ఉన్నాయా? ఓల్డ్ సిటీలో ఇష్టానుసారంగా చెరువు గుట్టలను కబ్జా చేశారు. గత 20సంవత్సరాలుగా ప్రభుత్వాలు కళ్ళు మూసుకుంటే ఇష్టానుసారంగా భూములు, చెరువులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. హైడ్రాకు, రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే ఓల్డ్ సిటీ నుంచి కూల్చివేతలు ప్రారంభించాలి. మీ బుల్డోజర్లకు పాతబస్తీ వెళ్లడానికి డీజిల్ లేదా?

గండిపేటలో ఎఫ్ టీ ఎల్ ఎంత..? జలమండలి లెక్కల ప్రకారం మ్యాపులో 1772 అడుగులు, మరొక్క మ్యాపులో 1790 అడుగులని రెండు రకాల లెక్కలు పేర్కొంటున్నాయి. 20ఏళ్లలో గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన అక్రమాలలో జరిగిన నిర్మాణాల మీద చర్యలు తీసుకుంటారా? అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారుల మీద చర్యలు తీసుకుంటారా?

2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో అయ్యప్ప సొసైటీ విషయంలో హైడ్రామా చేసింది. అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పని చేస్తోందా హైదరాబాద్ నగరంలో ఎన్ని చెరువులు ఉన్నాయి? ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లో అన్యాక్రాంతం అయిన భూముల లెక్కపై శ్వేత పత్రం విడుదల చేయాలి. మీ దగ్గర లెక్క ఏమైనా ఉందా? ఎండోమెంట్ భూముల మీద దృష్టి పెట్టాలి. హైడ్రా కమీషనర్ రంగనాథ్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల పట్ల చర్యలేవీ? నిజంగా రాష్ట్ర ప్రభుత్వాని చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ నగరంలో అన్యాక్రాంతం అయిన భూముల పైన శ్వేతపత్రం విడుదల చేయాలి.

జీహెచ్ఎంసీ పరిధిలోనే 185 చెరువులు ఉన్నట్టు, దాదాపు 300చెరువులు కబ్జాకు గురైనట్టు లెక్కలు చెప్తున్నాయి. 2022-23 ప్రభుత్వ లెక్కల ప్రకారం రాజధాని చెరువుల అక్రమణల్లో నేషనల్ గ్రిడ్‌లో జరిగిన నివేదిక ప్రకారం హైదరాబాద్‌లో అక్రమణకు గురైన 134చెరువుల మీద ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం 8,718 నిర్మాణాలు జరగ్గా, బఫర్ జోన్ పరిధిలో 5343 నిర్మాణాలు జరిగినట్టు అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ప్రకారం మొత్తం 13వేల నిర్మాణాలను కూలగొట్టే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి ఉందా..?

రాష్ట్రంలోని 14లక్షల ఎకరాల అసైండ్ భూమి, 6లక్షల ఎకరాలు అటవీ భూమి, దేవాదాయ భూములు మొత్తం లక్షల ఎకరాల్లో అన్యాక్రాంతం అయ్యి ఇతరుల చెరలో ఉన్నాయి. ఆ భూములను స్వాధీనం చేసుకునేసత్తా రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా?

కూకట్ పల్లి మైసమ్మ చెరువు, బహదూర్ పుర లోని మేలారం చెరువు, జీడిమెట్ల చెరువు, నాచారం చెరువు, సరూర్ నగర్ పెద్ద చెరువు, రామాంతపూర్ చిన్న చెరువు ఇలా చాలా చెరువులు కబ్జాకు గురైనాయి. కోట్ల రూపాయల భూములు అన్యాక్రాంతం అయినాయి.

అక్బరుద్దీన్ వ్యాఖ్యలు సిగ్గు చేటు. నిజంగా నీవు ప్రజాప్రతినిధి అయితే స్వచ్ఛందంగా మీ కట్టడాలు మీరే కూల్చండి. చెరువును కబ్జా చేసి ఒవైసీ కాలేజీని నిర్మించారని పేర్కొన్నారు. ఆ కాలేజీని కూల్చేస్తారా? కావాలంటే వక్ఫ్ బోర్డులో భూములుంటే లీజుకు తీసుకొని కాలేజీలు కట్టుకోవాలి.

# పోలీసుల అదుపులో వైకాపా నేత కొల్లం గంగిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

విచారించిన పోలీసులు ఆ తర్వాత విడిచిపెట్టారు. కానీ, ఎస్పీ విద్యాసాగర్కి సమాచారం ఇవ్వడంతో వెంటనే అతడిని తన వద్దకు తీసుకురావాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో మళ్లీ అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ ప్రస్తుతం మదనపల్లెలోనే ఉండటంతో అక్కడికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పుల్లంపేట మండలానికి చెందిన గంగిరెడ్డి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్గా పేరొందారు. పలు ఎర్రచందనం కేసుల్లో గతంలో తెదేపా ప్రభుత్వం గంగిరెడ్డిని అరెస్టు చేసింది. అయితే, వైకాపా హయాంలో అతడిని విడుదల చేశారు. ఆ తర్వాత ఆ పార్టీలో చేరిన గంగిరెడ్డి.. అనేక సెటిల్ మెంట్లు, భూదందాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 27, ఆగస్టు 2024



## ఇండ్ల స్థలాల కోసం ఏకతాటిపైకి హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలు

- మీడియా అకాడమీకి వినతి
- సానుకూలంగా స్పందించిన చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీల ఐక్య కార్యాచరణ సమితి (JAC) సమావేశం సోమవారం దేశోద్ధారక భవన్‌లో ది జర్నలిస్టు హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీ సీనియర్ సభ్యులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది.

సమావేశం అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ హౌసింగ్ సొసైటీ లైన ది జర్నలిస్ట్స్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సోసైటీ లిమిటెడ్, దక్కన్ జర్నలిస్ట్స్ మ్యూచ్ వల్లీ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీ, తెలంగాణ జర్నలిస్ట్స్ మ్యూచ్ వల్లీ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీల ప్రతినిధి బృందం కలిసి.. నాన్ అలాటీ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరడం జరిగింది.

భవిష్యత్తులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో సొసైటీ కతీతంగా కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో జర్నలిస్టులతో జరిగే ముఖ్యమంత్రి సభ జర్నలిస్టులకు శుభవార్త అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సభ్యుల వినతిపై మీడియా అకాడమీ చైర్మన్ సానుకూలంగా స్పందించి.. సాధ్యమైనంత తొందరగా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పించడం కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో టి శాట్ చైర్మన్ బి.వేణుగోపాల్ రెడ్డి, సాక్షి రెసిడెంట్ ఎడిటర్ సిరిగిరి విజయ్ కుమార్ రెడ్డి, ఆయా సొసైటీల బాధ్యులు బ్రహ్మండబేరి గోపరాజు, భీమగాని మహేశ్వర్,ఎం.సూరజ్ కుమార్, సి. హెచ్ .రాకేష్ రెడ్డి, బి.రవి, ఎం.శ్రీనివాస్, అయ్యప్ప, రామకృష్ణ, శిగ శంకర్ గౌడ్, సునీత, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## మానసను సందర్శించిన కెన్యా క్రీడాకారులు



కొత్తపేట,మహానాడు:

కెన్యా క్రీడాకారుల బృందం సోమవారం కొత్తపేట మోహన్ నగర్‌లోని మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థ, ప్రత్యేక పాఠశాలను సందర్శించింది. మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు అందిస్తున్న చికిత్సలు, అక్కడున్న సదుపాయాలను ప్రతినిధులు పరిశీలించారు. హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కెన్యాకు చెందిన మారథాన్ రన్నర్స్ ఎజికిల్ కిప్కోరిర్, షీలా చెలంగాట్, జెనిత్ కిప్టు, హమింగ్టన్ చెరోప్ పాల్గొన్నారు.

వీరు 25 ఆగష్టున జరిగిన ఎన్.ఎం.డి.సి. హైదరాబాద్ మారథాన్ 2024 పోటీలలో వివిధ పథకాలు గెలుపొందారు. ఈ బృధంలో ఢిల్లీకి చెందిన మారథాన్ రన్నర్ విపుల్, ఉత్తరాఖండ్ కు చెందిన భగీరథి, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన సునీల్ శర్మ, ప్రస్తుతం భారత సైన్యంలో పనిచేస్తున్న విజయనగరానికి చెందిన భుగత శ్రీను కూడా ఉన్నారు.

కృష్ణాష్టమి సందర్భంగా మానసిక దివ్యాంగులైన చిన్నారులు కొందరు శ్రీకృష్ణుడు, గోపికల వేషాలతో ఆలరించారు. అతిధులకు బొట్టుపెట్టి సాంప్రదాయ పద్దతిలో ఆహ్వానం పలికారు. ఈ మారథాన్ రన్నర్స్ బృందం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

మానస వృత్తి విద్యా కేంద్రంలో శిక్షణ పొందుతున్న విష్ణు భట్ జోషి పాడిన కృష్ణ భక్తి పాటలు, నైనా సోని ప్రదర్శించిన నృత్య కార్యక్రమాన్ని అతిధులు ఆసక్తిగా వీక్షించారు. ఎన్.ఎం.డి.సి. హైదరాబాద్ మారథాన్ 2024 నందు స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా ఉన్న మానసకు దాతల ద్వారా అయిదు లక్షల రూపాయలు సమకూరినందున దాతలకు, మరియు ఇందుకు సహకరించిన హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్‌కు మానస కోశాధికారి తేరా మదన్ మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేష్ వెట్చ, స్మిత చామిలింగ్, కె. సుందర్ నాగేష్, విజిగీష, గౌతమ్ ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల లక్ష్మి. న్యూరో డెవలప్మెంటల్ క్లినిక్ విభాగాధిపతి పి. మెర్సీ మధురిమ, ప్రత్యేక పాఠశాల సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ తుది, మూడవ విడతలో 5,707 సీట్లు భర్తీ

- ఇంకా మిగిలి ఉన్న సీట్లు 23,155
- సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్



అమరావతి,మహానాడు:

ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా సోమవారం తుది, మూడవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు.

విద్యార్థులు ఆగస్టు 26 నుండి 30వ తేదీ లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అయ్యాయని వివరించారు. కన్వీనర్ కోటా కింద 24 విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 7047 సీట్లు ఉండగా, 5920 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 215 ప్రవేటు కళాశాలల్లో 1,24,491 సీట్లు ఉండగా, 1,02,669 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7950 సీట్లు ఉండగా, 7744 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 248 కళాశాలల్లో 1,39,488 సీట్లు ఉండగా, 1,16, 333 సీట్లు భర్తీ అయ్యాయని, 23,155 సీట్లు మిగిలి ఉన్నాయని గణేష్ కుమార్ వివరించారు.

## ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ నిబంధనల ప్రకారమే ఫామ్‌హౌస్

- సొంత చెల్లెను గెలిపించుకోలేని కేటిఆర్ లీడర్ ఎలా అయితడు?
- ఫిలిం యాక్టర్లతో కేటీఆర్‌కు ఉన్న సంబంధాలు అందరికీ తెలుసు
- కేసీఆర్‌ను మించిన పెద్ద తుగ్లక్ కేటీఆర్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్,మహానాడు:

వారం రోజులుగా కేటీఆర్, అతని మనుషులు ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల సమస్యలు చూపేందుకు v6 ఛానెల్‌ను స్థాపించాము. అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఎంత ఇబ్బంది పెట్టినా ఆగకుండా, తెలంగాణ కల్చర్ చూపించింది v6 ఛానల్. కాళేశ్వరం, మిషన్ భగీరథ లో జరిగిన అక్రమాలు, లోపాలను v6, వెలుగు పేపర్లు చూపించాయి.

కేసీఆర్, కేటీఆర్ ఈ రెండు సంస్థలను బ్యాన్ చేయాలని చూసినా ప్రజల నుండి ఉన్న ఆదరణతో ఏమి చేయలేకపోయారు. బిఆర్ఎస్ హయాంలో v6, వెలుగుకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వకుండా వివక్ష చూపారు. మీడియా హౌస్ ను అణగదొక్కాలని చాలా ప్రయత్నాలు చేశారు.

అసెంబ్లీ ఎన్నికల టైంలో నాపై ఈడి రైడ్స్ చేయించారు. మేము తప్పు చేయలేదని మా డబ్బులు మాకు ఇచ్చారు. ఎవరిదో చూపించి నా ఫామ్ హౌస్ అని చెప్తున్నారు. కేసీఆర్ ను మించిన పెద్ద తుగ్లక్ కేటీఆర్. మేము కొన్నప్పుడే మా ఫామ్ హౌస్‌కు కాంపౌండ్ వాల్ ఉంది. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ నిబంధనల ప్రకారమే మా ఫామ్ హౌస్ ఉంది.

సొంత చెల్లెను గెలిపించుకోలేని కేటిఆర్ లీడర్ ఎలా అయితడు? ఫిలిం యాక్టర్లతో కేటీఆర్‌కు ఉన్న సంబంధాలు అందరికీ తెలుసు. V6 ఛానెల్‌కు v6 బిజినెస్ సొల్యూషన్స్ కు తేడా తెలియని కేటీఆర్. V6 బిజినెస్ సొల్యూషన్ అనేది బెంగుళూరులో ఉంది. దాని డైరెక్టర్లు, స్థాపకులు ఎవరో తెలుసుకోకుండా ఆరోపణలు చేసిండు. V6కి, v6 బిజినెస్ సొల్యూషన్‌కి ఎలాంటి సంబంధం లేదు.

వి6 పేరు కనబడగానే అవగాహన లేకుండా అడ్డగోలుగా మాట్లాడిండు. ఆరోపణలు చేసే వాళ్ళు గూగుల్లోకి వెళ్లి చూసి తెలుసుకోండి.

కావాలనే నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నరు. కేటిఆర్‌కు నా సవాల్...నా పై చేసిన ఆరోపణలు నిరూపించు. దమ్ము, ధైర్యం ఉంటే ఏం చేస్తారో చేయండి. నా సంస్థలు అన్ని ఎక్కడ తప్పులు లేకుండా నడిపిస్తున్న. 2019 తరువాత టి ఆర్ ఎస్ కు వ్యతిరేకంగా చాలా కీలకంగా పని చేశాను. వారిని గద్దె దించే వరకు వ్యతిరేకంగా పని చేశాను...ప్రశ్నించాను.

## హోం మంత్రిగా వంగలపూడి అనిత వైఫల్యం

- కాగితాలకు ఇచ్చిన విలువ, ఉత్తరాంధ్ర ప్రజలపై లేదా?
- వంగలపూడి అనిత ఒక అసమర్థ హోం మంత్రి
- ముచ్చుమర్రిలో బాలిక కుటుంబాన్ని పరామర్శించలేదు
- అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేనే లేదు
- వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



విశాఖపట్నం,మహానాడు:

హోం మంత్రిగా వంగలపూడి అనిత పూర్తిగా విఫలమయ్యారని, ఆమె ఒక అసమర్థ హోం మంత్రి అని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన అనిత, తన హోదాను మర్చి అనుచిత విమర్శలు చేస్తూ, నిందలు వేస్తున్నారని, కనీస విజ్ఞత, గౌరవ మర్యాదలూ వదిలేశారని ఆమె ఆక్షేపించారు. రోజూ తమ పార్టీపై, జగన్‌పై విమర్శలు చేయడమే అనిత ఎజెండాగా మారిందని అన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎక్కడిక్కడ హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం కొనసాగుతున్నా, హోం మంత్రి ఏనాడూ స్పందించలేదని, చివరకు ముచ్చుమర్రిలో అత్యాచారానికి గురై అదృశ్యమైన బాలిక కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని గుర్తు చేశారు. అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేనే లేదని వరుదు కళ్యాణి చెప్పారు.

అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన బ్లాస్ట్ పైనా హోం మంత్రి అబద్దాలు చెబుతున్నారన్న, వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు.. ఆ ఘటనలో బాధితులను ఆదుకోవడంలోనూ, కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహించారు.

మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్ని ప్రమాదం జరిగితే, హుటాహుటిన డీజీపీ, సీఐడీ చీఫ్‌ను హెలికాప్టర్‌లో పంపిన విషయాన్ని గుర్తు చేసిన ఆమె.. అచ్యుతాపురం సెజ్‌లో బ్లాస్ట్ తర్వాత, సహాయ చర్యల పర్యవేక్షణకు ఎవరినీ, ఎందుకు పంపలేదని నిలదీశారు. అంటే కాగితాలకు ఇచ్చిన విలువ, ఉత్తరాంధ్ర ప్రజలపై లేదా? అని సూటిగా ప్రశ్నించారు.

జగన్‌ని ఏకవచనంతో సంబోధిస్తూ.. హోం మంత్రి చేస్తున్న విమర్శలు, సంస్కారహీనంగా చేస్తున్న వ్యాఖ్యలు.. మహిళా లోకానికే సిగ్గుచేటు అని వరుదు కళ్యాణి అభివర్ణించారు. గతంలో ఏ మహిళా హోం మంత్రి కూడా అనిత మాదిరిగా, దిగజారి మాట్లాడలేదని గుర్తు చేశారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమైన అనిత, హోం మంత్రిగా బాధ్యతలు పూర్తిగా మర్చారని దుయ్యబట్టారు.

చివరకు ఆమె సొంత జిల్లాలో ఒక బాలికపై అత్యాచారం జరిగితే, ఆమె చనిపోతే.. కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని.. ఆ బాలిక మృతదేహం మార్చురీలో ఉన్నప్పుడు, ఆ కుటుంబ సభ్యులు కూడా అక్కడే ఉన్నప్పుడు.. మరో ఊరిలో సన్మానం కోసం అక్కణ్నుంచే వెళ్లిన హోం మంత్రి.. కనీసం వారిపైపు కన్నెత్తి కూడా చూడలేదని గుర్తు చేశారు.

నాడు ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ జరిగితే, అప్పటి సీఎం జగన్ రాలేదని హోం మంత్రి అనిత అబద్ధాలు చెబుతున్నారన్న ఎమ్మెల్సీ, కనీస వాస్తవాలు గుర్తించి మాట్లాడాలని చురకలంటించారు. తెల్లవారేసరికి మంత్రులతో సహా, ప్రభుత్వ యంత్రాంగమంతా అక్కడికి తరలి వెళ్లగా, మధ్యాహ్నానికే సీఎం కూడా వచ్చారని, అప్పటి వరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా, బాధితులకు ఏకంగా కోటి రూపాయల పరిహారం ఇప్పించారని, బాధితుల్లో ప్రతి ఒక్కరిని ఆదుకున్నారని గుర్తు చేశారు.

## శ్రీకృష్ణుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలి
- కృష్ణమందిరాల నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా సహాయసహకారాలు
- రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ,మహానాడు:

శ్రీకృష్ణుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

సోమవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విజయవాడ, దుర్గాపురం, అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద శ్రీకృష్ణ మందిరంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.

మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. శ్రీకృష్ణపరమాత్ముడు దయతో ప్రజలతో పాటు పశుపక్ష్యాదులు ఆనందంగా ఉండాలని.. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడవాలని.. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీగారి నేతృత్వంలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో చాలాచోట్ల కృష్ణభక్తులు కృష్ణ మందిరాలు నిర్మించాలని భావిస్తున్నారని.. రాజకీయాలకు అతీతంగా వారికి సహాయసహకారాలు అందించనున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 27, ఆగస్టు 2024

# వైకాళీయమర్ధనం

ప్రజలే కృష్ణులు అని జగన్ చెప్పింది నిజమే. ఎన్నికల ముందు తనను అహంకారంతో అర్జునుడితో పోల్చుకున్నాడు జగన్.

నిజంగా జగన్ అర్జునుడైయుంటే..

**"కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవః ఎ మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్"**

రజోగుణం నుండి పుట్టిన కామ, క్రోధములు అతి పాంకరమైనవి, అతి భయంకరమైనవి. అర్జునా వీటిని ఈ లోకంలో నీ శత్రువులుగా భావించు అని గీతలో కృష్ణుడు అర్జునుడ్డికి చెప్పిన విషయం అర్థం చేసుకొనేవాడు.


ఎంత అక్రమ సంపాదన సరిపోతుందో తెలియక, ప్రతిపక్ష పార్టీల మీద, సంఘాల మీద, ఉద్యోగుల మీద, ఆఖరికి ప్రజల మీద కూడా క్రోధం చూపాడు.

కాళింది మడుగున దాక్కొన్న కాళీయుడి లెక్కన, తాడేపల్లిలో దాగి, గ్రానైట్ కొండల నుండి ఇసుక వరకు మింగుతూ.. తన పడగలతో విషం కన్నా భయంకరమైన బూతులు కక్కిస్తూ జనం భూముల్లో కూడా తన పడగ రాళ్లతో బుసలు కొడుతూ భయపెట్టాడు జగన్.

**"ద్వౌ భూత సర్గౌ లోకే 'స్మిన్ దైవ ఆసుర ఏవ చ ఎ అహింసా దీక్షమా చైవ దైవీ సంపత్తి తో నృణామ్"**

ఈ శ్లోకంలో, మనుషులు భౌతిక ప్రపంచంలో రెండు ప్రధాన గుణాల కలవారుగా విభజించబడతారని క్రిష్ణుడు చెబుతాడు. ఒకటి దైవీ గుణాలు (దైవ సంపత్తి) – ఇవి మంచి గుణాలుగా భావించబడతాయి, జాలి, క్షమ, అహింస వంటి గుణాలతో కూడి ఉంటాయి. రెండవది అసుర గుణాలు (ఆసుర సంపత్తి) – ఇవి చెడు గుణాలను సూచిస్తాయి.

అలా సాత్వికులైన ప్రజలుగా, వైకాపాసురులుగా ఎన్నికలకు ముందు మానసికంగా విడిపోయారు ఆంధ్రులు. ఈ విషయం చివరివరకు భయంతో.. సాత్వికులు తెలియనివ్వలేదు వైకాళీయునికి.




**ప్రజలే కృష్ణులు అని జగన్ చెప్పింది నిజమే.**
**ఈశ్వర్: సర్వభూతానాం హృద్దేశేర్జున్ తిష్ఠతి**
**భ్రామయన్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా**

సమస్త ప్రాణుల హృదయాలలో విలసిల్లుతూ.. తన మాయతో సర్వ భూతాలను కీలుబొమ్మలు చేసి ఆడిస్తూ ఉంటాడు అని అర్జునిడితో అన్నట్లుగా.. ఆ క్రిష్ణుడే ప్రజల మనసులతో మంచి కర్మ చెయ్యిస్తూ పోలింగ్‌రోజు కుల్లబొడిపించినట్లున్నాడు వైకాళీయుడిని.

**- రాజేష్**

# ప్రజలు ఎల్ఆర్ఎస్ ఒక్క రూపాయి కట్టొద్దు

- ఎల్ ఆర్ ఎస్ స్కీం ఉచితంగా అమలు చేయాలి
- నాడు ఫ్రీ అని నేడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గం
- అధికారులకు టార్గెట్లు పెడుతూ ప్రజలను వేధింపులకు గురిచేయడం దారుణం
- ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయించే బాధ్యత బిఆర్ఎస్ తీసుకుంటుంది
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, మహానాడు:** రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, ఎల్ఆర్ఎస్ (భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు.

ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు.


ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టార్గెట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈ రోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి. నాడు ఫ్రీఫ్రీఫ్రీ అని, నేడు ఫీజు ఫీజు ఫీజు అంటున్నారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునే కుట్ర చేస్తున్నారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న, ఓడ దాటినంక బోడి మల్లన్న చందంగా ఉన్నమీ వైఖరి మరోసారి తేటతెల్లమవుతున్నది.

అపుడు ఎల్ఆర్ఎస్‌కు ఫీజు వద్దన్న మీరు ఇప్పుడు అధికారంలోకి రాగానే అదే ఎల్ఆర్ఎస్‌తో దందా చేస్తున్నారా? అప్పుడు కట్టొద్దని ఇప్పుడు కాటు వేస్తారా ? స్వయంగా మీతో సహా ప్రస్తుతం మీ కేబినెట్‌లో సహచరులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వంటి నేతల మాటలను మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

**1, ఉత్తమ్ కుమార్ రెడ్డి:** నో ఎల్ఆర్ఎస్– నో బీఆర్ఎస్, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తాం.

**2, భట్టి విక్రమార్క:** రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. వీలైతే కట్టమాకండి. అప్పుల భారాన్ని



ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారు.

**3, సీతక్క:** ఎల్ఆర్ఎస్ పేరుతో దోచుకోవడానికి, దాచుకోవడానికి ప్రజల దగ్గర చిల్లిగవ్వ లేకుండా చేయడానికి కొత్త నాటకం.

**4, రేవంత్ రెడ్డి:** బిఆర్ఎస్ అయిపోయింది. ఎల్ఆర్ఎస్ అయిపోయింది. ఎంఆర్ఎస్ తెస్తడట. ఎంఆర్ఎస్ అంటే మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుందేమో.

ఇవి మాత్రమే కాదు, ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలి అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏకంగా హైకోర్టుకు వెళ్లారు. పిల్ దాఖలు చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను మభ్యపెట్టి రెచ్చగొట్టేలా బహిరంగ సభల్లో ఊదరగొట్టిన మీరు, మీ మంత్రులు.. ఎన్నికలు పూర్తికాగానే మాట మార్చి ఎల్ఆర్ఎస్ పైన ఫీజులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకోవడం మీ రెండు నాల్కల ధోరణికి అద్దం పడుతున్నది.

రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజల పైన రూ.15వేల కోట్ల మేర ఎల్ఆర్ఎస్ చార్జీల భారం వేయడం పరిపాలనలో, హామీల అమలులో మీ డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తున్నది. మాది ప్రజాపాలన అని డబ్బాకొట్టుకుంటున్న మీకు 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాల ఆవేదన కనిపించడం లేదా?

ఇప్పటికైనా కళ్లు తెరిచి మీరు ఇచ్చిన హామీ ప్రకారం, పూర్తి ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. మాట తప్పిన ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఏ ఒక్కరూ ఒక్క రూపాయి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయించే బాధ్యత బిఆర్ఎస్ తీసుకుంటుందని స్పష్టం చేస్తున్నాం.

## నోబెల్ గ్రహీతలకు
# ప్రత్యేక పార్కింగ్ సదుపాయం!

(ఏ. బాబు)

**క్యాలిఫోర్నియా:** నోబెల్ గ్రహీతలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయమా! అవును…ఈ పార్కింగ్ కి పెట్టిన బోర్డులు చూస్తే, బయటవారికి ఆశ్చర్యమేస్తుంది. యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా, బెర్కిలే ప్రాంగణం లో రోజూ ఈ దారిలో వెళ్తూ, అక్కడ పార్క్ చేసిన కారులు చూస్తూ, అంతమంది నోబెల్ గ్రహీతలు సామాన్యులుగా ఆ ప్రాంగణం లోనే పనిచేస్తూ ఉండటం ఆశ్చర్యాన్ని కలుగచేస్తుంది. ఇన్నేళ్ళలో బెర్కిలీ యూనివర్సిటీ నుండి కనీసం 55 మందైనా నోబెల్ పురస్కారాలు పొందారు. ఒక యూనివర్సిటీ అనేది డిగ్రీలను ప్రొడ్యూస్ చేసే యంత్రం లా కాకుండా… కేవలం వారి పరిధిని విద్యార్థులకు పాఠాలు బోధించటం వరకే కాకుండా, వారి పరిశోధనలను, అధ్యయనాలను అక్కడి సైంటిస్ట్ లు ఈ ప్రపంచ పురోగతికి, సమాజ అభివృద్ధికి కూడా ఉపయోగపడేలా కృషి చేస్తుండడం హర్షించాల్సిన విషయం.




# మహారాష్ట్రలో ఉప్పొంగిన గోదావరి

**నాసిక్,మహానాడు:** మహారాష్ట్రలో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో నాసిక్ జిల్లాలో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నది ఒడ్డున గల ఆలయాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. ఈ చిత్రాలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. గోదావరి ఉధృతి దృష్ట్యా ఎవరూ నది ఒడ్డుకు వెళ్ళొద్దని స్థానిక అధికారులు హెచ్చరించారు. గంగాపూర్ డ్యాం నుంచి ఆదివారం నీటిని విడుదల చేయడంతో గోదావరి నీటిమట్టం పెరిగింది. దీంతో



రాంకుండ్ ప్రాంతంలోని పలు ఆలయాలు నీట మునిగాయి.

# కాంగ్రెస్ పక్కలో 'కర్నాటక బాంబు'!

(మొదటిపేజీ తరువాయి..)

వినిపించినా.. పేరుగొప్ప మీడియా దానిని పట్టించుకోకపోవడమే ఆశ్చర్యం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కుంభకోణం బయటపెడితే తప్ప, తెలంగాణ మీడియాకు సోయి లేకపోవడం మరో వింత. కుంభకోణం వెలుగుచూసిన తర్వాత కూడా మన్నుతిన్నపాములా ఉండటం బట్టి 'నాలుగోస్తంభం' ఒత్తిళ్లతో నలుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

ఎంకి పెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. కర్నాటకలో బయట పడ్డ కుంభకోణం తెలంగాణ కాంగ్రెస్ నేతల చావుకొచ్చి పడుతోంది. పార్లమెంటు ఎన్నికల ముందు తెలంగాణ కాంగ్రెస్ విజయం కోసం, కర్నాటకలోని కర్నాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన



187 కోట్ల రూపాయల కుంభకోణంలో, తెలంగాణ కాంగ్రెస్ వాటా అక్షరాలా 45 కోట్ల రూపాయలని దర్యాప్తు సంస్థలు తేలడంతో, ఇక ఈడీ–సిట్ తెలంగాణలో కాలుపెట్టడం ఖాయంగానే కనిపిస్తోంది.

అసలు కర్నాటకలో ఈ కుంభకోణంపై అక్కడి ప్రతిపక్ష బీజేపీ కంటే.. వాల్మీకి వర్గానికి చెందిన సొంత పార్టీ మంత్రి సతీష్ చేస్తున్న గత్తరే ఎక్కువగా ఉండటం విశేషం. గత ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీ కోసమే తెలంగాణ కాంగ్రెస్‌కు 44. 6 కోట్లు హైదరాబాద్‌కు చేరినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. మిగిలిన కొంత 44 కోట్లను ఏపీ కాంగ్రెస్‌కూ సర్దుబాటు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

కర్నాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఈ కుంభకోణాన్ని, కార్పొరేషన్ అకౌంటెంట్ చంద్రశేఖర్ తన ఆత్మహత్య లేఖ ద్వారా వెల్లడించటంతో బయటపడింది. దానిపై విపక్షాలు





యాగీ చేయడంతో విధిలేక, సీఎం సిద్దరామయ్య సిట్ విచారణకు ఆదేశించారు. కుంభకోణం నిజమేనని సీఎం సిద్ధ–డిప్యూటీ సీఎం డికె నిండుసభలోనే అంగీకరించాల్సి వచ్చింది. వెంటనే ఈడీ కూడా విచారణకు బరిలో దిగింది. రంగంలోకి దిగిన ఈడీ మాజీ మంత్రి, కార్పొరేషన్ చైర్మన్, మరో ఇద్దరు బ్యాంకు అధికారులు సహా 11 మందిని అరెస్టు చే సింది.

కానీ రెండో చార్జిషీట్‌లో మాత్రం కథ మారింది. దానితో కేసు నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ కర్నాటక వాల్మీకి సంఘాలు విరుచుకుపడతున్నాయి. ఫలితంగా ఆ సామాజికవర్గం నుంచి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న సతీష్ జార్కిహోళిపై, సొంత కులం నుంచి ఒత్తిడిసెగ పెరిగింది. దానితో ఆయన, సొంత పార్టీపైనే విమర్శలు ఎక్కుపెట్టక తప్పని అనివార్య పరిస్థితి.

కాగా కర్నాటక వాల్మీకి కార్పొరేషన్ నిధులు హైదరాబాద్ లోని 9 కంపెనీల బ్యాంకు ఖాతాలకు చేరినట్లు, ఆ డబ్బుతోనే మద్యం, కార్లు కొన్నట్లు సిట్ గుర్తించింది. ఈ ఖాతాలన్నీ హైదరాబాద్ ఆర్బీఎల్ బ్యాంకులో జమయినవేనంటున్నారు. అసలు నగదు బదిలీకి వాడిన బ్యాంకు ఖాతాలు కూడా నకిలీవేనని ఈడీ అనుమానిస్తోంది.

అయితే విచిత్రంగా.. అసలు ఈ 187 కోట్ల రూపాయల కుంభకోణాన్ని ఆత్మహత్యకు పాల్పడి మరీ వెల్లడించిన, కార్పొరేషన్ అకౌంటెంట్ చంద్రశేఖర్‌ను కీలక నిందితుడిగా



చేర్చిన సిట్.. ఆయన సూసైడ్ నోట్‌లో వెల్లడి ంచిన అసలు నిందితుల పేర్లను మాత్రం చార్జిషీట్ నుంచి తప్పించడంపై, అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఈ కుంభకోణం వివరాలను ఈడీ ఇప్పటి దాకా వెల్లడించకపోవడం బట్టి.. కాంగ్రెస్–బీజేపీ మధ్య రహస్య ఒప్పందం జరిగిందంటూ, కర్నాటక సోషల్‌మీడియా కోడై కూస్తోంది. కాగా ఈ కేసులో మూడున్నర కోట్లతో స్పోర్ట్స్‌కారు, 35 కిలోల బంగారం కొన్న తెలంగాణకు చెందిన సత్యనారాయణ వర్మను అరెస్టు చేశారు. ఇదీ.. కర్నాటక–తెలంగాణ రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కర్నాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో బయటపడ్డ 187 కోట్ల కుంభకోణం కథ.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లోని ప్రముఖ బంగారు షాపులు, పెద్ద బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులు లోక్‌సభ ఎన్నికల ముందు వివిధ బ్యాంకుల నుంచి భారీ ఎత్తున నగదు విత్‌డ్రా చేసుకున్నారన్న ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. దానితోపాటు..కర్నాటక సీఎం సిద్దరామయ్యను పార్టీ అధిష్ఠానం తప్పిస్తే, తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు కూలిపోతుందన్న కర్నాటక కాంగ్రెస్ మంత్రి సతీష్ వ్యాఖ్యలు.. తెలంగాణ కాంగ్రెస్ వర్గాలను అట్టుడికిస్తున్నాయి.

అసలు కర్నాటక కుంభకోణంలో అక్కడి సీఎం సిద్దను పక్కకుతప్పిస్తే, తెలంగాణలో రేవంత్ సర్కారు ఎందుకు కూలుతుంది? సిద్దకు–రేవంత్‌కు సంబంధమేమిటి? కర్నాటక కుంభకోణం రేవంత్‌ను ఎందుకు తొలగించేలా చేస్తుందన్న చర్చలకు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తెరలేచింది.

### నిద్రపోతున్న నాలుగోస్తంభం

కర్నాటక టు తెలంగాణ వరకూ పాకిన వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వ్యవహారంపై, పేరు గొప్ప తెలంగాణ మీడియా అసలు కన్నేయకపోవడమే విచిత్రం. ఈ ోణంపై విచారణ కోసం ఈడీ అధికారులు హైదరాబాద్‌కు వచ్చి, బ్యాంకుఖాతాలను పరిశీలించారు. సిట్, సీఐడీ కూడా దాడులు చేశాయి. కానీ వాటికి సంబంధించి ఒక్క ముక్క కూడా ప్రధాన మీడియాలో భూతద్దం వేసి వెతికినా కనిపించకపోవడం బట్టి, నాలుగో స్తంభం ఒత్తిళ్లకు లొంగిపోయినట్లు సులభంగానే అర్థమవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

గత పదేళ్ల నాటి తెలంగాణకు సంబంధించిన అనేక కుంభకోణాలను పరిశోధిస్తున్న మీడియా.. 187 కోట్ల రూపాయల కుంభకోణంపై దర్యాప్తు సంస్థలు హైదారబాద్‌కు వచ్చి, విచారణ జరిపిన వార్తను మాత్రం ఎందుకు వెలుగులోకి తీసుకురాలేదన్న ప్రశ్నకు జవాబులేదు. పోనీ కుంభకోణం బయటకు వచ్చిన తర్వాతయినా.. హైదరాబాద్‌లో ఈడీ దీనిపై ఎందుకు మౌనంగా ఉంది? ఈడీ ఎవరిని రక్షిస్తోంది? అనే తన సహజశైలి కథనాలను తెలంగాణ మీడియా ఎందుకు జమ్మిచెట్టు ఎక్కించిందన్న మరో ప్రశ్న. అయితే ఈ కుంభకోణంపై అదృశ్యశక్తులు.. ప్రస్తుతానికి విజయవంతంగా మీడియా మేనేజ్‌మెంట్ చేసినప్పటికీ, అసలు నిజాలు త్వరలో బయటకొస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు.

నిజానికి అసలు ఈ కుంభకోణాన్ని బీఆర్ఎస్ తెరపైకి తీసుకువచ్చేంతవరకూ, మీడియాకు సైతం తెలియకపోవడమే విచిత్రం. తన ఆత్మహుతి ద్వారా ఈ కుంభకోణం బయటకు వచ్చేందుకు కారణమైన కార్పొరేషన్ అకౌంటెంట్ భార్యను ఇంటర్వ్యూ చేయాలన్న సోయి ఏ ఒక్క పెద్ద మీడియాకో లేకపోవడమే ఆశ్చర్యం.

ఇంకా సూటిగా చెప్పాలంటే..తెలంగాణలోని పెద్ద పత్రికలు, చానెళ్లతోపాటు.. అన్ని ఇంగ్లీషు దినపత్రికలకూ బెంగళూరులో ఎడిషన్లు, రిపోర్టర్లూ ఉన్నారు. అయినా ఆ కోణంలో పరిశోధనలు జరగకపోవడం బట్టి, నాలుగోస్తంభం ఒత్తిళ్లకు నలిగిపోయిందని, మెడపై తల ఉన్న ఎవరికయినా అర్థమవుతుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 27, ఆగస్టు 2024

# తెలంగాణలో క్రీడలకు ప్రోత్సాహం..

◆ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించాలని ముఖ్య మంత్రి ఆలోచన అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్బీ స్టేడియంలో ఆగస్టు 29 రోజున జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సోమవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడారు.

29 న ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా స్పోర్ట్స్ డేలో భాగంగా పోస్టర్ లోగో ఆవిష్కరించాం... ధ్యాన్ చంద్ జన్మ దినం సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా క్రీడలను ప్రోత్స హించాలని ముఖ్యమంత్రి ఆలోచన... ఇటీవల కొరియా దేశం వెళ్ళినప్పుడు అక్కడ క్రీడా సంస్థలు క్రీడాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణ లో కూడా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించారు...

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం సంకల్పించింది.. అందులో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.. రాష్ట్రం భవిష్యత్ లో క్రీడా రంగంలో నంబర్ 1 ఉండాలి.. క్రీడా రంగంలో భవిష్యత్ లో పాఠశాల దశ నుండి క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిం చాలని ప్రయత్నంలో భాగంగా క్రీడా దినోత్సవం ఘనంగా జరపాలని ప్రభుత్వం భావిస్తోంది.. 29 నాడు గచ్చిబౌలి




స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేస్తారు.. అన్ని జిల్లాల్లో క్రీడా దినో త్సవ కార్యక్రమాలు జరుగుతాయి.. ప్రభుత్వం ఎన్ని కార్య క్రమాలు చేసిన తల్లిదండ్రుల స్పందన ముఖ్యం... పిల్లలను ప్రోత్సహించాలి.. శివసేన రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అయ్యారు..

స్పోర్ట్స్ కోసం పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు జరుగు తుంది.. కరీంనగర్‌లో కూడా స్పోర్ట్స్ స్కూల్ ఉంది.. స్పోర్ట్స్ కార్యక్రమానికి తెలంగాణ సమాజం మద్దతు ఇవ్వాలి.. కాగా, నేషనల్ స్పోర్ట్స్ డే పోస్టర్‌ను, టీ షర్ట్‌ను కూడా స్పీకర్, మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సలహా దారుడు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఇంటి ముందు జర్నలిస్టుల ఆందోళన

న్యూఢిల్లీ,మహానాడు:
రాహుల్ గాంధీ ఇంటి ముందు తెలంగాణ స్వతంత్ర జర్నలిస్టుల ఆందోళన చేశారు. తెలంగాణలో జర్నలిస్టుల పై దాడి




కి నిరసన తెలిపారు. తెలంగాణలో వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న స్వంతంత్ర జర్నలిస్టుల పై దాడులు జరుగుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు బంధు గురించి గ్రౌండ్ రిపోర్ట్ చేస్తున్న జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తెలంగాణ వచ్చి వీధుల్లో ప్రేమను పంచుతాఅన్నారు.. కానీ పరిస్థితులు అలా లేవని, రాహుల్ గాంధీని కలిసి విజ్ఞాపన పత్రం ఇద్దామని వచ్చామని ఆందోళన కారులు తెలిపారు. ఇంకా వారు మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు అనుమతించకపోవడం తో రాహుల్ ఇంటి ముందు ఆందోళన చేస్తున్నాం.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వతంత్ర జర్నలిస్టులు పనిచేయడం లేదు... ప్రజా సమస్యలు, వస్తవాలను వెలుగులోకి తెస్తున్నందుకు దాడులు చేయడం సరికాదు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే దాడులు చేస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ అధిష్ఠానానికి పరిస్థితి తెలిపేందుకు ఢిల్లీ వచ్చాం... ఇప్పటికే డీజీపీకి ఫిర్యాదు చేశాం... మేము ఏ రాజకీయ పార్టీ కోసం పనిచేయడం లేదు... ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న స్వతంత్ర జర్నలిస్టులం.. కాగా, ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శంకర్, వీణవంక ప్రభాకర్, సుంకరి ప్రవీణ్, లింగస్వామి పాల్గొన్నారు.

# త్వరలో జగ్గంపేట, కిర్లంపూడిలో అన్నా క్యాంటీన్‌లు

◆ టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

కాకినాడ, మహానాడు:
త్వరలో జగ్గంపేట, కిర్లంపూడిలో అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు కానున్నట్టు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వెల్లడించారు. కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద సోమవారం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ లో పలువురికి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేదల నోటి వద్ద అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో 20 మాసాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వం జగ్గంపేట, కిర్లంపూడిలలో అన్నా క్యాంటీన్ సెకండ్ ఫేజ్‌లో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన కూడా చేశామని తెలిపారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగుతుందన్నారు. ఈ వారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి దివంగత ముసి రెడ్డి ఆంజనేయులు కుమారుడు, కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో అన్న



దానం చేశారు. ఈ కార్యక్రమంలో ముసిరెడ్డి నాగేశ్వరరావు సోదరుడు ఆదినారాయణ, శ్రీనివాస్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, కోడూరి రమేష్, ఎండి కాజా, సాంబత్తుల చంద్రశేఖర్, ఏడ్రా శాస్త్రి, హరి గోపాల్, నాగిరెడ్డి అనిల్, ప్రేమ స్వరూప్ బుజ్జి, తుమ్మల కిషోర్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జైళ్ళను మరమ్మతు చేయండి

◆ సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, మహానాడు:
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలమైన జైళ్ళను మరమ్మతు చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మగ్ధుమ్ భవన్ లో మీడియాతో మాట్లాడారు. హైడ్రా చర్యల వల్ల సంపన్నులు జైలుకు వెళ్ళాల్సి వస్తుంది లేదా.. వాళ్ళ ఒత్తిడి తో రేవంత్ రెడ్డి అయిన జైలుకు వెళ్లే ప్రమాదం ఉంది... ప్రధాని గా మోడీ అయ్యాక నేను సన్యాసిని.. నాకు అవినీతి చేయాల్సిన అవసరం లేదు అన్నారు... అప్పులు ఎగ్గొట్టిన వాళ్ళలో ఒక్క విజయ్ మాల్య తప్ప మిగితా అందరూ గుజరాత్ వల్లే... మోడీ దయ వల్ల అదానీ పెరిగారు. ఆయన సొంతంగా ఎదగలేదు.... సెబి కూడా అదానీకి దాసోహం అయ్యింది... పదేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలకు నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసనలకు జాతీయ సీపీఐ పిలుపు ఇచ్చింది...

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మీద గవర్నర్.. విచారణ చేయవచ్చు... గవర్నర్ కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఒక బ్రోకర్... కేంద్రం గవర్నర్ ద్వారా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని దెబ్బ కొట్టలని చూస్తున్నారు.. ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతిస్తున్నారు... ఆర్ఎస్ఎస్ మోడీని మార్చే ప్రయత్నం చేస్తోంది. ఎన్ కన్వెన్షన్‌ను పరిశీలించాం... కేసిఆర్ ఎన్-కన్వేషన్ విష యంలో బుసకొట్టి ఊరుకున్నారు... గతంలో ఫిరంగి నాల



కబ్జా అవుతుంటే పాదయాత్ర చేసి.. ఫిర్యాదులు అందించాం... ట్రాఫిక్ నుంచి హైదరాబాద్ బయటపడాల్సిన అవసరం ఉంది.. హైడ్రా పని తీరు అభినందనీయం... ప్రభుత్వ భూమి నోటరీ పద్ధతుల్లో కూడా కొందరు అమ్మకాలు చేశారు... ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి.. చెరువు నిర్మాణం చేయాలి....

రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారు. మధ్యలో ఆపేస్తే.. పులి తినేస్తుంది.... నాగార్జున బఫర్ జోన్ లో.. కాదు ఎఫ్‌టీఎల్ లోనే నిర్మాణం చేశారు. ఎంఐఎం చెబుతున్నట్టు ప్రభుత్వ ఆఫీస్ లు కూల్చేస్తారా అంటున్నారు.. దానిమీద రేవంత్ రెడ్డి అఖిల పక్ష సమావేశం పెట్టాలి. ప్రభుత్వ సంస్థలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి.. వాటితో ప్రైవేటు నిర్మాణలు పోల్చడం తప్పు.. సాకుగా చూపి ప్రయత్నమే..






# వైసీపీ పాలనలో ప్రతి పల్లెలో భూ కబ్జాలే....

◆ వ తేదీ నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
◆ వీఆర్వో నుండి కలెక్టర్ వరకు గ్రామాల్లోనే అధికారులు
◆ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
◆ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి

మంగళగిరి, మహానాడు:
వైసీపీ పాలనలో ప్రతి పల్లెలో భూ కబ్జాలు చోటు చేసు కున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా గ్రీవెన్స్ కు వచ్చే అటువంటి ఫిర్యాదులతోపాటు ఇతర అంశాలపైనా ఇస్తున్నవినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తోన్నామని.. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యాలయంలో మాజీ శాసన మండలి చైర్మన్ ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, శ్రీరాం చిన్నబాబులతో నిర్వహిం చిన గ్రీవెన్స్ అనంతరం మండిపల్లి మీడియాతో మాట్లారు. 1వ తేదీ నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని.. గత ఐదేళ్ల పాలనలో జరిగిన భూ దోపిడీలు, ఆన్‌లైన్ ట్యాంపరింగ్‌లు, రికార్డుల తారు మారులాంటి సమస్యలను గ్రామాల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తెలియజేయాలని, గ్రామాల్లోనే సమస్యలను పరిష్క రించేందుకు అధికారులు ప్రయత్నిస్తారని తెలిపారు. వీఆర్వో నుండి కలెక్టర్ వరకు అధికారులందరూ గ్రామాల్లోనే ఉండి బాధితుల నుండి విన్నపాలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలన్నారు. రాబోయే ఐదేళ్లలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించి మంచి పేరు తెచ్చుకునేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## విన్నపాలు:

◆ ఎన్నికలకు ముందు మదనపల్లిలో తమ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఆక్రమించి అక్రమంగా ఇళ్లు కట్టారని.. అక్కడికి వెళ్లి అడిగితే చంపుతామని బెదిరించడంతో.. అన్నమయ్య జిల్లా రాయచోటి జేసికి ఫిర్యాదు చేశామని.. తరువాత మదనపల్లి సబ్ కలెక్టర్ కు స్పందనలో అర్జీ ఇచ్చామని.. ఈ భూ ఆక్రమణపై విచారించి భూమిని కబ్జా చేసిన వారిపై, కబ్జాకు సహకరించిన తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్వేటి నగరం మజరా సుద్దగుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ జి. మురళీ గ్రీవెన్స్‌లో ఆవేదన వ్యక్తం చేశారు.

◆ పశ్చిమగోదావరి జిల్లా విప్పారు గ్రామానికి చెందిన గుడి



మెట్ల కోటయ్యకు చెందిన వ్యవసాయ భూమి ని దేవాదాయ శాఖ బ్లాక్‌లో పెట్టడంతో రిజిస్టర్ కాకపోవడం లేదని సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత ఎండోమెంట్ కమిషనర్ కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

◆ పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్ కు 31 సర్వీస్ ల ద్వారా ఓ బ్యాంకు ఖాతాకు వచ్చిన వందల కోట్ల నిధులు అలాగే బ్యాంకులో ఉన్నాయని. దాన్ని పీడీ ఖాతాకు మళ్లించి గ్రామాలో అభివృద్ధి పనులకు ఆ డబ్బులను వినియోగించాలని గుంటూరుకు చెందిన ఒక వ్యక్తి నేడు గ్రీవెన్స్ లో నేతలకు వినతిని అందించాడు

◆ తన పేరు భీ. రూపశ్రీ అని తాను ఎంబీఏ చదువు కోవడానికి ఐ-సెట్ ఎగ్జామ్ రాశానని తనకు అందులో 8,239 ర్యాంక్ వచ్చిందని తనకు పీబీ సిద్ధార్థ కాలేజీలో సీటు వచ్చిందని.. కాలేజీ వారు సీటుకోసం రూ. 80,000 వేలు ఫీజు అడుగుతున్నారని.. తన తండ్రి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని.. అంత డబ్బు కట్టలేక తనను చదువు ఆగిపోమని చెప్పాడని.. తనకు చదువుకోవాలని ఉందని.. తాను శారీరక అంగవైకల్యం కలిగి ఉన్నాని..



తన చదువుకు సాయం చేయాలని మంత్రి మందు ఆమె వాపోయారు. వెంటనే మంత్రి ఆమెకు రూ. 20,000 ఆర్థిక సాయం చేశారు.

◆ గిద్దలూరుకు చెందిన ఓ వృద్ధుడు తన భూ సమస్యపై మంత్రికి మొరపెట్టుకోగా.. మంత్రి వెంటనే స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించారు. బాధితుడి సమస్యను తెలియపరిచి సమస్యను పరిష్కరించాలని కోరారు.

◆ అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట గ్రామంలోని తన భూమి అన్యాక్రాంతం అయ్యిందని.. దానిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలంటూ పట్టణంలోని పాత రాయచోటికి చెందిన షేక్ సయ్యద్ బాష మంత్రికి విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన మంత్రి భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని బాషకు హామీ ఇచ్చారు.

◆ గత 20 ఏళ్ళుగా సంఘమిత్రలుగా పనిచేస్తున్న తమని.. కింది స్థాయిలో నాయకులు తొలగించేందుకు ప్రయత్ని స్తోన్నారని.. వైసీపీ పార్టీకి అనుకూలంగా ఉన్నవారిని అలాగే ఉంచి తమను తొలగించేందుకు యత్నిస్తున్నారని.. కుప్పం నియోజకవర్గం గుదుపల్లె మండలానికి చెందిన సంఘమిత్రలు నేడు మంగళగిరి గ్రీవెన్స్‌లో నేతల ముందు వాపోయారు. తమను తొలగిస్తే తమ కుటుం బాలు రోడ్డున పడతాయని దయచేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

◆ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జి.ఎస్-ఎల్ మెడికల్ కాలేజీలో ఎం.డి జనరల్ మెడిసిన్ చదివిన తన కూతురు దొమ్మేటి తేజశ్రీకి గత ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్ మెంట్ రాలేదని.. తన కూతురు చదువుకోసం అప్పులు చేయాల్సిన వచ్చిందని.. తనకు ఎటువంటి స్థిరాస్తులు లేవని దయ ఉంచి తన కూతురుకు రావాల్సిన ఫీజురియంబర్స్ మెంట్ వచ్చేలా చూడాలని తేజశ్రీ తండ్రి రామోహనరావు నేడు గ్రీవెన్స్ లో ఆవేదన వ్యక్తం చేశారు.

◆ 2013లో రిటైర్ మెంట్ అయిన తనకు రావాల్సిన సెటిల్ మెంట్ బకాయిలు.. ఇంక్రిమెంట్ బకాయిలు తనకు ఇంకా ఇవ్వలేదని... కాకినాడ డిపోకు వెళ్లి మేనేజర్ ను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తనకు రవాల్సిన బకాయిలను ఇప్పించాలని రాజమండ్రికి చెందిన సూర్యచంద్రరావు మంత్రి ముందు తెలిపారు.

◆ పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన గాదె సూర్యనారా యణ విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీ కోసం పనిచేస్తున్నానని తనను వైసీపీలోకి మారమంటే మారకపోవడంతో.. తనకు రావాల్సిన వర్క్ బిల్లులు అడ్డుకోవడమే కాకుండా.. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని.. తన భూమిలో అక్రమంగా మట్టిని తవ్వేశారని.. తన భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోని.. తనకు రావాల్సిన బిల్లుల డబ్బులను ఇప్పించవలసిందిగా సూర్యనారాయణ గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 27, ఆగస్టు 2024



# శ్రీకృష్ణుని కృప రాష్ట్రంపై ఉండాలి

- టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాలి లక్ష్మి

**దర్శి, మహానాడు:**

శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు.... ఆ శ్రీకృష్ణ భగవానుడు అందరినీ ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను... గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేనని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాలి లక్ష్మి అన్నారు. దర్శిలో సోమవారం అత్యంత ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం



రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, టీడీపీ దర్శి నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, జబర్దస్త్ యాక్టర్ నేమిలి రాజు, తదితరులు పాల్గొన్నారు. వేడుకల అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.





## పోలంపల్లి డ్యామ్ వద్ద తెగిన గండిని పూడ్చే పనులను పరిశీలించిన

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట,మహానాడు:**

ఈ మధ్యకాలంలో వచ్చినటువంటి అధిక వర్షాలకు జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామంలో మున్నేరు డ్యాం వద్ద ఇదివరకు వేసిన ఇసుక కట్టలు తెగిపోయి మున్నేరు నీరు అంతా కాలవకు ఎక్కకుండా నీరు మొత్తం ఏటి ద్వారా సముద్రానికి వెళ్లి మున్నేరు డ్యామ్ కింద ఉన్న పంట పొలాలకు సరిగా నీరు అందకపోవడంతో రైతులు భయాందోలనకు గురవుతున్నారు.

ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రైతులతో, నాయకులతో కలిసి పరిశీలించి గండిని పూడ్చాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈరోజు గండి పూడ్చే పనులను రైతులు,అధికారులు, నాయకులతో కలిసి తాతయ్య దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాదపూర్వకంగా కలిసిన వెస్ట్ డీఎస్పీ



**గుంటూరు, మహానాడు:**


గుంటూరు వెస్ట్ డీఎస్పీగా నియమితులైన బెజవాడ మెహర్ జయరాం ప్రసాద్ సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతి భద్రతలో విషయంలో తీసుకోవాల్సిన చర్యలను ముఖ్యంగా గంజాయి,స్నేక్ డ్రైవింగ్ వంటి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే సంఘ విద్రోహ శక్తుల మీద ఉక్కు పాదం మోపాలని డీఎస్పీకి ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

# అన్నక్యాంటీన్‌లకు సెల్ కాన్ సీఎండీ రూ. 26.25 లక్షల విరాళం

- సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేత

**హైదరాబాద్, మహానాడు:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్నక్యాంటీన్లకు విరాళం అందించేందుకు ప్రజలు, దాతలు విరివిగా ముందుకొస్తు



న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వ్యాపారవేత్త, సెల్ కాన్ సీఎండీ వై. గురుస్వామి నాయుడు రూ.26.25 లక్షలను విరాళంగా అందించారు. ఈ నెల 31వ తేదీన తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 100 అన్నక్యాంటీన్లలో భోజనం ఖర్చుకు ఆ మొత్తాన్ని ఖర్చు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

వేలమంది కడుపు నింపుతున్న ఈ కార్యక్రమంలో తన వంతుగా ఈ విరాళం ఇచ్చినట్టు గురుస్వామి నాయుడు తెలిపారు. పేదలకు రూ.5లకే అన్నం పెట్టాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించిన అన్నక్యాంటీన్ల నిర్వహణలో భాగస్వాములయ్యేందుకు వివిధ వర్గాల ప్రజలు, వ్యాపారులు ముందుకు రావడం అభినందనీయమని సీఎం అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా అన్నక్యాంటీన్లలో ఒక రోజు భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చిన గురుస్వామి నాయుడుని సీఎం చంద్రబాబు అభినందించారు. పేదల కడుపు నింపే ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎవరైనా తమకు తోచిన స్థాయిలో విరాళం అందించవచ్చని సీఎం అన్నారు.

# ఎన్డీఏ సమన్వయ కమిటీల ఏర్పాటు కృషి

- ప.గో. జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు

**భీమవరం,మహానాడు:**

భీమవరం నియోజకవర్గం వీరవాసరం భీమవరం మండల కమిటీల సమావేశం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప.గో. జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల పట్టణ నియోజకవర్గస్థాయి వరకు ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటుకు బిజెపి జనసేన టిడిపి అధిష్టాన నాయకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే ఎన్డీఏ కూటమి నియోజకవర్గ సమన్వయ కమిటీలు నియామకాలు జరగనున్నాయని తెలిపారు.

నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కొరకు ఏపీ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నారని గ్రామ సభలు విజయవంతం కావడంతో పనికి ఉపాధి పథకాల అభివృద్ధికీ నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు.



టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకత్వంతో ఎటువంటి విభేదాలు లేకుండా నాయకులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్ జగన్ రాక్షస పరిపాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లకు వెనుకబడిందని రాష్ట్ర అభివృద్ధిలో నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# చెరువుల కోసం 'అక్రమాలు' కూలుతాయ్!

- అక్రమార్కులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక

**హైదరాబాద్, మహానాడు:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముందుగా రాజధాని నగరంలో, తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమించి కట్టడాలు ఉంటే తప్పక కూలుతాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సహజ వనరులైన చెరువులు పునరుద్ధరణలో భాగంగా ఈ చర్య తప్పదని ఆయన అక్రమార్కులను హెచ్చరించారు.

భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణానికి పెద్దపీట వేయడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు అధికారులు, రెవెన్యూ ఇలా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఇంకా.. ఆయన ఏమన్నారంటే.. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి చెరువుల పరిరక్షణ స్థానికులదే.. ప్రభుత్వం ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది.

ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు హర్షి



స్తున్నారు.. ఎక్కడైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయి.. చెరువులు ఆక్రమణలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. హైదరాబాద్ ఒకప్పుడు లెక్ సిటీ గా ఉండేది .. చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రందనకు గురయ్యాయో వాటి ఆధారాలు ఆనవాళ్లు సంబంధిత అధికారులకు ఇవ్వాలి.. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు, పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకు రండి. ప్రజలంతా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలి..

# రెవెన్యూ సదస్సులను విజయవంతం చేద్దాం

- ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్

**అమరావతి, మహానాడు:**

రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేయనున్న త్వరలో జరుగబోయే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేద్దాం...రెవెన్యూ శాఖకు పట్టుకొమ్మగా ఉన్న గ్రామస్థాయి వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి రెవెన్యూ సదస్సులు బాగా ఉపకరిస్తాయని రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రామిశెట్టి వెంకట రాజేష్ అన్నారు. రెవెన్యూ కార్యాలయాలలో ఉద్యోగులు పనిచేసే వాతావరనాన్ని ప్రభుత్వం కల్పించాలని ఆయన కోరారు. ఏలూరులోని రెవిన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి అందరూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26 జిల్లాల అధ్యక్ష / కార్యదర్శులు హాజరయ్యారు. ఈ




సమావేశంలో ప్రధానంగా రెవిన్యూ శాఖ ఎదుర్కొంటున్న ఇబ్బందులు వాటి పరిష్కారరాల విషయమై సుదీర్ఘమైన చర్చలు జరిపిన అనంతరం పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# లొల్ల లాకుల ఆధునీకరణపై దృష్టి సారించండి

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ధవళేశ్వరం,మహానాడు:**

ఆనకట్ట పరిధిలో బొబ్బర్లంక వంతెనపై ఉన్న రహదారి పూర్తిగా పాడైపోయిందని ఆ రహదారిని కలెక్టర్ నిధులతో అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. అలాగే లొల్లలాకులు శిథిలావస్థకు గురైన అంశాన్ని కలెక్టర్ కు ఆయన వివరించారు.

కోనసీమ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని లొల్లలాకుల ఆధునీకరణను వెంటనే చేపట్టాలని గత శాసనసభలో సభ దృష్టికి శాసనసభ్యులు తీసుకువెళ్లిన సంగతి తెలిసిందే. సోమవారం లొల్ల లాకుల దుస్థితిని కలెక్టర్ కు ఎమ్మెల్యే దగ్గరుండి చూపించారు.

సుమారు రూ.75 కోట్ల అంచనా విలువతో ఈ లాకుల పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, లాకుల నిర్మాణం జరిగి 137 సంవత్సరాలు పూర్తయిపోవడంతో దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయని మూడు ప్రధాన కాలువల ద్వారా రెండు లక్షల ఎకరాలు సాగునీరు కోనసీమలోని ఐదు నియోజకవర్గాలకు ఈ లొల్ల లాకుల ద్వారానే అందుతుందని ఆయన కలెక్టర్‌కు వివరించారు.



లొల్ల లాకులు, ర్యాలీ లాకులు ఆధునీకరణ అంశంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను శాసనసభ్యులు బండారు సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్,ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం మరియు తదితరులు పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 27, ఆగస్టు 2024

# జిట్టా బాలకృష్ణా రెడ్డిని పరామర్శించిన జగదీష్ రెడ్డి




హైదరాబాద్,మహానాడు:
అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స



పొందుతున్న పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో కలిసి జగదీష్ రెడ్డి పరామర్శించారు,ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని వారిని తెలిపారు.




**అనకాపల్లి జిల్లా జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని సినర్జిన్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం అందజేత. చంద్రబాబు ఆదేశాల ప్రకారం, చనిపోయిన ముగ్గురు కార్మికులకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందజేసిన ప్రభుత్వం**



**రాయపాటి ఓవర్సీస్ సంస్థ మూడో వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఉత్సవానికి హాజరై వారికి పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు.**

## మృత్యు అంచుల వరకూ వెళ్ళి...



**వికారాబాద్ జిల్లా: నావంద్గి రైల్వే స్టేషన్‌లో ఓ గిరిజన మహిళ రైల్వే పట్టాలు దాటుతున్న క్రమంలో ఒక్కసారిగా గుడ్స్ ట్రైన్ రావడంతో పట్టాలపై ఆ మహిళ అలాగే పడుకుంది. తన శరీరాన్ని ఏ మాత్రం కదపకుండా ట్రైన్ పూర్తిగా వెళ్ళేంద వరకు అలానే పడుకుంది. ట్రైన్ వెళ్ళిపోయాక మహిళా సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. కాగా, దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది..**

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విజయవాడ, మహానాడు:
స్థానిక వెన్నపూస కాలనీలోని గీతాంజలి రెసిడెన్షియల్ స్కూల్‌లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వై.శేషగిరి రావు విచ్చేసి చిన్నారులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు అందించారు. ప్రిన్సిపాల్‌టి.కృష్ణవేణి మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యాసంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రీకృష్ణుని ఆదర్శంగా తీసుకొని



చెడును విసర్జించి మంచి మార్గంలో నడవాలి అని సూచించారు. అనంతరం చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో చేసిన ప్రదర్శనలు చూపరులను విశేషంగా అలరించాయి. చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించగా పోటీ పడి మరి పాల్గొన్నారు.

కార్యక్రమంలో కరస్పాండెంట్ వైఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బాలుడి కడుపులో తాళం చెవులు, నెయిల్‌కట్టర్లు, కత్తి

బీహార్,మహానాడు:
బీహార్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడుకోనివ్వడం లేదని తాళం చెవులు, నెయిల్ కట్టర్లు, కత్తిని మింగిన బాలుడు బీహార్‌లోని మోతిహారిలో తల్లిదండ్రులు ఆన్‌లైన్ మొబైల్ గేమ్స్ ఆడుకోనివ్వడం లేదని ఓ బాలుడు తాళం చెవులు, నెయిల్ కట్టర్లు, కత్తిని మింగేశాడు. అయితే కొంతకాలం సదరు బాలుడు బాగానే ఉన్నాడని, ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడికి గంటకుపైగా శస్త్రచికిత్స చేసి అతడి కడుపులోని వస్తువులను వైద్యులు తొలగించారు.

## బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ రూ.50లక్షలు గెలుచుకుంది

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఓ యువతి బంపర్ ఆఫర్ తగిలింది. కౌన్ బనేగా కరోడ్‌పతిలో రూ.50 లక్షల ప్రైజ్ మనీ దక్కించుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన నరేషి మీనా 2018లో SI పరీక్షలో



ఉత్తీర్ణులు అయ్యారు. అయితే ఆమెకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణైంది. దీంతో వైద్యం కోసం ప్రతి రూపాయి కూడబెట్టారు. ఇటీవల కేబీసీలో రూ.50 లక్షలు గెలుచుకున్నారు. చికిత్స బాధ్యత తానే తీసుకుంటానని హోస్ట్ అమితాబ్ హామీ ఇచ్చారు.

## గూగుల్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీని సెర్చ్ చేయడం నేరం

**పట్టుబడితే 5 నుంచి 7 ఏళ్ల వరకు జైలు శిక్ష**

**బాంబు తయారీ మార్గాలను వెతకడం కూడా నేరం**

**పట్టుబడితే జైలు శిక్ష**

న్యూఢిల్లీ, మహానాడు:
భారతదేశంలోని ఐటీ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గూగుల్‌లో చిన్నారుల అశ్లీలత (చైల్డ్ పోర్నోగ్రఫీ)ని సెర్చ్ చేయడం నేరం. ఇలా గూగుల్‌లో ఏదైనా సెర్చ్ చేస్తూ పట్టుబడితే 5 నుంచి 7 ఏళ్ల వరకు



జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

అలాగే గూగుల్‌లో బాంబు తయారీ మార్గాలను వెతకడం కూడా తీవ్రమైన నేరం కిందకే వస్తుంది. హ్యాకింగ్ పద్ధతుల కోసం సెర్చ్ చేస్తూ పట్టుబడితే కూడా జైలు శిక్ష పడుతుంది.



## ఒంగోలులో రూ.300 కోట్ల విలువైన భూముల ఆక్రమణ!

- 'వారధి'లో ఫిర్యాదు

విజయవాడ, మహానాడు: ఒంగోలు అసెంబ్లీ పరిధిలో నకిలీ స్టాంపు పేపర్లతో దొంగ రిజిస్ట్రేషన్లు చేసి, సుమారు రూ. 300 కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ 'వారధి'కి వైసీ యోగయ్య యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ దందా అప్పటి వైసీపీ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి కనుసన్నుల్లో జరిగిందని, అప్పటి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి, తూతూ మంత్రంగా విచారణ జరిపి అసలు నేరస్తులను వదిలేసి చిన్న వారిమీద కేసులు పెట్టి చేతులు దులుపుకొందని ఆరోపించారు.

రాష్ట్రంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి 'వారధి' కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ప్రారంభించిన విషయం విదితమే. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్ సోమవారం ఫిర్యాదులు స్వీకరించారు. వైసీపీ ప్రభుత్వం ఈ దందాలో కీలక పాత్రదారులను రక్షించిందని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాదవ్ వారిని కోరారు.

## వైద్యురాలి హత్యోదంతంపై వెల్లువెత్తిన నిరసన

విశాఖపట్నం, మహానాడు: కోల్‌కత్తాలోని జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ 95 వార్డు పరిధి పురుషోత్తపురంలోని హెచ్‌బి కాలనీ కంఫర్ట్ హోమ్స్ నివాసితులు సోమవారం సంఘీభావంగా ఉద్యమించారు. మహిళ వైద్యులకు కల్పించాల్సిన రక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నివాసితులు సంక్షేమ సంఘం అధ్యక్ష,



కార్యదర్శులు వి.రామకృష్ణ, ఎం.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ పార్క్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించి అనంతరం రహదారి మీదుగా ర్యాలీ సాగించారు. ఈసీ సభ్యులు ఎమ్మెస్ శ్రీనివాస్, ఎల్.సూర్య భాస్కర్ ప్రభృతులు వెంట రాగా అసంఖ్యాకంగా చిన్నారులు, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొని అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు, నినాదాలతో హోరెత్తించారు.

## త్వరలో మరో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం

- మంత్రి నారాయణ

తిరుపతి, మహానాడు: తిరుపతిలో మున్సిపల్ కార్పొరేషన్, తుడా అధికారులతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్, తుడా పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడారు. వచ్చే నెల 13 వ తేదీన మరో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం.. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అన్ని వ్యవస్థలు నాశనం... అన్ని శాఖల్లో నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టేసింది... సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవంతో నిధులు సమీకరిస్తున్నారు... తుడా లో జీతాల కోసం గత ప్రభుత్వంలో భారీగా నిధులు ఖర్చు... వచ్చే నెలాఖరుకు టీడీఆర్ బాండ్ల సమస్య కొలిక్కి తెస్తాం... తిరుపతిలో టీడీఆర్ బాండ్ల స్కాంపై కమిటీ నియామకం చేస్తామని మంత్రి అన్నారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 27, ఆగస్టు 2024


## శ్రీకృష్ణునికి కన్నా పూజలు

**సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లి పట్టణంలోని వివిధ ప్రదేశాలు రంగా కాలనీ, శిశుమందిర్ స్కూల్ ఆవరణలో, అలాగే వడ్డవల్లి లో సోమవారం ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీకృష్ణునికి పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గపట్టణ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'ఉత్తరాంధ్ర', 'రాయలసీమ'ల్లో అసమానతలు రానీయొద్దు

◆ **సీఎంకు మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఈఏఎస్ శర్మ లేఖ**



**విశాఖపట్నం, మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌కు కీర్తిప్రతిష్ఠలు పెరిగేలా రాజధానికి పెట్టుబడులు వస్తుండడం... అదే స్థాయిలో ఎన్డీయే ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి పూనుకోవడం హర్షణీయమే.. అయితే, అదే సమ యంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ వంటి ప్రాంతాల్లో అసమాన తలు రాకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఈఏఎస్ శర్మ లేఖ రాశారు. ఆ లేఖ వివరాలు యథాతథంగా...

గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి
నారా చంద్రబాబు నాయుడు,

అమరావతి మీద పెద్ద ఎత్తున పెట్టుబడులు కారణంగా, ఇతర ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అసమానత రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

మీ NDA ప్రభుత్వం తరఫున, కేంద్ర ఆర్థిక మంత్రి గారు, అమరావతి రాజధాని పథకానికి, ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల నుంచి 15,000 కోట్ల రూపాయల సహాయం అందిస్తామని ప్రకటించడం హర్షణీయం. ఆ బ్యాంకుల ప్రతినిధులు అప్పుడే మీ ప్రభుత్వంతో చర్చలు మొదలు పెట్టారని వార్తలు చూసాను.

ఆర్థిక మంత్రి సూచించిన 15,000 కోట్ల రూపాయల సహాయం, రాష్ట్ర ప్రభుత్వానికి రుణం రూపంలో లభిస్తుందని, కేంద్రం స్పష్టం చేసింది.

ఒక వైపు రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి గారు, ఇప్పటి అంచనాల ప్రకారం, అమరావతి ఖర్చు ముందు అంచనా చేసిన 41,000 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని, ప్రాజెక్ట్ 30 నెలల్లో పూర్తి అవుతుందని సూచించారు.

(https://www.youtube.com/watch?vR7_KBTFK1Oxs). అంటే అమరావతి మీద ప్రభుత్వం 50,000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసే దిశలో ఉన్నట్లు కనిపిస్తున్నది.

ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల నుంచి తీసుకున్న అప్పులు, విదేశీ ద్రవ్య రూపంలో ఉండడం వలన, రుణభారం అధికంగా ఉంటుంది. రాజధాని ప్రాజెక్టు కారణంగా, మొత్తం రుణ భారం 50,000 కోట్ల రూపాయలకు పైగా వుంటే, ఆ రుణాలు తీర్చే బాధ్యత, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మీద ఉంటుంది.

అంటే, ప్రభుత్వం ఒకే జిల్లాలో, 50,000 కోట్ల రూపా యల ప్రజల నిధులను, 30 నెలల్లో ఖర్చు చేయడం కారణంగా, ఏటా రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో, మిగిలిన ప్రాంతాల్లో చేసే ఖర్చులో, 50,000 కోట్ల రూపాయలు కొరత వచ్చి, ఆ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు నష్టం కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు రావాల్సిన నిధులలో కొరత రాగలదు. ఆ కారణంగా, రాష్ట్రంలో ప్రాంతీయ అసామాన్యత వచ్చే అవకాశం ఉంది.

గత అనుభవం ఆధారంగా, అమరావతి ప్రాజెక్టు లో, ప్రభుత్వం విదేశీ కంపెనీలకు భూములు ఇచ్చి, వారి సహాయంతో రాజధాని నగరాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశం ఉన్నట్టు కనిపిస్తున్నది. అటువంటి కంపెనీలకు ప్రారంభ దశలో తక్కువ ధరలకు, భూములను ఇవ్వడం, వారు లాభాలు గణించేందుకు రాయితీలు ఇవ్వడం కూడా జరిగే అవకాశం ఉంది. ఆ రాయితీల భారం కూడా రాష్ట్ర ప్రజలు భరించాల్సి వస్తుంది.

2014 లో కేంద్రం నోటిఫై చేసిన ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలో, 46వ సెక్షన్ ప్రకారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు, కేంద్రం ప్రత్యేకమైన సహాయం అందిస్తుందని చట్టపరంగా హామీ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు గురించి చట్టంలో ప్రస్తావించడం జరిగింది.

పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులైన లక్షలాదిమంది ఆదివాసీలకు అపారమైన నష్టం కలిగింది. ప్రాజెక్టు వలన లభ్యమయ్యే సాగునీటి సౌకర్యం కృష్ణ-గోదావరి ప్రాంతాలకే అధికంగా అందుతుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు వచ్చే లాభం అంతగా ఉండదు.

కాని, ఏ కారణం వల్లనో, కేంద్ర ఆర్థిక మంత్రి గారు, బడ్జెట్ ప్రకటనలో అమరావతి ప్రాజెక్టు కోసమే ఖచ్చితంగా ఆర్థిక సహాయం మీద హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టుకు కావాల్సిన నిధులను ఇస్తామని కూడా ప్రకటించారు. ఆమె ఆ ప్రకటనలో విభజన చట్టంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలకు చెందిన హామీని నెరవేరుస్తామని, అస్పష్టంగా, రెండు మాటలు చెప్పి, ఎటువంటి ఆర్థిక సహాయం అందిస్తారో ప్రస్తావించలేదు. అది ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలకు నిరాశ కలిగించింది.

ఉత్తరాంధ్ర జిల్లాలలో, SC/ST/OBC వర్గాలకు చెందిన వారు, ముఖ్యంగా ఆదివాసీ ప్రజలు అధికంగా ఉన్నారు. వ్యవసాయ రంగంలో, సామాజిక అభివృద్ధిలో, అక్షరాస్యతలో, వెనుకబడిన ప్రాంతం.

ఉదాహరణకు, ఉత్తరాంధ్ర జనాభా, రాష్ట్ర జనాభాలో 19% ఉన్నా, అక్కడ సాగులో ఉన్న భూమి విస్తీర్ణం, రాష్ట్రంలో సాగులో ఉన్న భూమి విస్తీర్ణంలో 4.7% మాత్రమే. రాష్ట్రంలో సాగునీటి సౌకర్యం దృష్ట్యా, ఉత్తరాంధ్ర వాటా 15%, ప్రత్యక్షంగా నీటిపారుదల లభిస్తున్న భూముల విస్తీర్ణం 13% మాత్రమే ఉంది.

ఉత్తరాంధ్ర రైతులు చిన్నకారు రైతులు. రాష్ట్రంలో రైతుల తలసరి land holding సగటున 2.3 ఎకరాలు, కాని ఉత్తరాంధ్ర లో సగటు తలసరి land holding 1.5 ఎకరాలు మాత్రమే. అటువంటి చిన్నకారు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

నా ఉద్దేశంలో, అమరావతి రాజధాని ప్రాజెక్టులో, ఎయిర్ కండిషన్డ్ భవనాల కన్నా ముఖ్యం, పరిపాలన వికేంద్రీకరణ చేయడం. ప్రభుత్వం ప్రజల దగ్గరకు రావాలి, కాని ప్రజలు ప్రభుత్వాధికారుల చుట్టూ తిరిగే దుస్థితి రాకూడదు. ఆధునిక కమ్యూనికేషన్ సౌకర్యాల సహాయంతో అటువంటి పరిపాలన విధానం సులభంగా ప్రవేశపెట్టవచ్చు. అటువంటి వికేంద్రీకరణ వలన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు కలిగే లాభం, అమరావతి భవనాల వలన, అక్కడ సృష్టించబడే మౌలిక సదుపాయాల వలన కలిగే లాభం కన్నా చాలా అధికంగా ఉంటుంది.

ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలకు న్యాయం కలగాలంటే, మీ ప్రభుత్వం తత్ క్షణం ఆ ప్రాంతాలకు, ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాలకు, SC/ST/OBC సమాజాల అభివృద్ధి కోసం, కేంద్రం నుంచి ప్రత్యేకంగా ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేయాలి. అటువంటి సహాయం చేకూర్చే బాధ్యత కేంద్రానికి ఉంది. ఆ సహాయాన్ని తెచ్చుకునే బాధ్యత మీ ప్రభుత్వం మీద ఉంది. NDAలో భాగస్వాములైన మీ ప్రభుత్వం తలచుకుంటే అటువంటి ఆర్థిక సహాయాన్ని కేంద్రం నుంచి రాబట్టే ఉపాయం చేపట్టవచ్చు.

ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా, ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు పోవడం లేదు.

ఉదాహరణకు, గోదావరి నుంచి నీటిని శ్రీకాకుళం వరకు అందించగలిగే బాబూ జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు, ప్రకటనలకే పరిమితి అయింది, కాని ఆ ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కేటాయించబడ లేదు. నాగావళి వంశధారల మీద ప్రోజెక్టుల maintenance కోసం ప్రభుత్వం నిధులు సరిగా ఇవ్వడం లేదు. వంశధార-బహుదా నదుల అనుసంధానం గురించి మీ ప్రభుత్వం 2014-19 లో కొంత ముందుకు పోయినా, తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆప్రోజెక్టును వెంక పెట్టడం జరిగింది. వంశధార నుంచి ఒడిశా సరిహద్దు వరకు ఉన్న ప్రాంతానికి ఆ ప్రాజెక్టు వలన లాభం కలుగుతుంది.

వంశధార లో మిగులు 115 టీఎంసీ ల నీళ్ళల్లో మన రాష్ట్రానికి 50% వాటా ఉంది. ఆ వాటాను పూర్తిగా ఉపయోగించి పలాస వరకు సాగు నీటి సౌకర్యం కలిగించాలంటే, వంశధార మీద నేరడు ప్రాజెక్టును, ట్రిబ్యునల్ అవార్డు ఆధారంగా నిర్మించాలి. ఆ విషయంలో సుప్రీంకోర్టు లో ఒడిశా వేసిన కేసులకు పరిష్కారం రావాలంటే, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి సరిఅయిన మార్గం కనుక్కోవాలి.

ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో, రాష్ట్ర ప్రభుత్వం, అమరావతిలో చేస్తున్న పెట్టుబడులకు సమానంగా విద్యా రంగంలో, ఆరోగ్య సౌకర్యాల మీద, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పెట్టుబడులు చేయవలసిన అవసరం ఉంది

పెట్టుబడులు ప్రైవేట్ రంగం ద్వారా వస్తే, SC/ST/OBC రిజర్వేషన్లు సాధ్యం కాదు. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణం మీద, ప్రభుత్వ ఆసుపత్రుల మీద, ఆహార భద్రత కలిగించే వ్యవసాయ రంగంలో, ముఖ్యంగా మీద సూచించిన సాగునీటి ప్రాజెక్టుల మీద, ప్రభుత్వం పెట్టుబడులు చేయవలసిన అవసరం ఉంది.

అమరావతి ప్రాజెక్టు ముందుకు పోవడం అవసరం. కాని వందలాది రైతుల దగ్గర నుంచి తీసుకున్న భూములను, అతి జాగ్రత్తతో, ప్రజా ప్రయోజనం కోసమే ఉపయోగించాలి. ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే రాయితీలను తక్కువ స్థాయికి పరిమితం చేసి, పొదుపుతో ముందుకు పోవాలని నా విజ్ఞప్తి. రాజధాని మీద చేసే ఖర్చు, రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలకు దారి తీయకూడదు. రాజధాని నగరం ఎంత ముఖ్యమో, రాష్ట్రంలో ప్రతి నగరం, ప్రతి టౌన్, ప్రతి గ్రామం అంత ముఖ్యమని మీ ప్రభుత్వం గుర్తించాలి.

ఈ సలహాలను మీ ప్రభుత్వం అమలు చేస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు
ఈ అ స శర్మ
విశాఖపట్నం
26-8-2024

# ధర్మ పరిరక్షణలో విశ్వహిందూ పరిషత్



హైందవ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఆవిర్భవించిన విశ్వహిందూ పరిషత్.. 60 ఏళ్లు పూర్తి చేసుకుంది. హిందూ జీవన విధానం విశ్వవ్యాప్తం చేయడం కోసం లెక్కకు మించి పోరాటాలు.. ఆందోళన నిర్వహించి విజయం సాధిస్తోంది.

హిందూ సమాజాన్ని ఏకీకృతం చేయడం.. లోక కళ్యాణం కోసం సమాజ సేవ చేయడం.. తద్వారా హిందూ ధర్మాన్ని రక్షించడమే లక్ష్యంగా పని చేస్తోంది. హిందువులను జాగృతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తోంది.

ప్రధానంగా "అయోధ్య శ్రీ రామ జన్మభూమి ఉద్యమం". చరిత్రత్మకం. సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పోరాటం అది. వందల ఏళ్ల క్రితం మహ్మదీయ రాజు బాబర్ దుర్మార్గపు పాలనలో నేల కూలిన అయోధ్య రామ మందిరాన్ని ఇటీవల 21 జనవరి 2024 వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభించడం హైందవ స్వాభిమానానికి సంకేతం.

వేలాదిమంది ప్రాణ త్యాగానికి చిహ్నం. ఈ సందర్భంగా ప్రపంచంలోని ప్రతి హిందువూ పండుగ చేసుకున్న మధుర క్షణాలు సువర్ణ అక్షరాలతో లిఖించదగిన సుమధుర ఘట్టం. పట్టు వీడని విక్రమార్కుల్లా అనేక సవాళ్లు ఎదుర్కొని, న్యాయ పోరాటం చేసి అద్వితీయ విజయం సాధించింది.

భవ్యమైన మందిరం నిర్మించి న భూతో న భవిష్యత్ అనే రీతిలో ప్రపంచవ్యాప్తంగా హిందువులు గర్వపడేలా పండుగ నిర్వహించింది. మందిర నిర్మాణం ద్వారా ఈ భూమి మీద ఉన్న ప్రతి హిందువూ స్వాభిమానంతో ఒప్పొంగేలా ఆత్మ విశ్వాసం నింపింది.

అనేక రాజకీయ ఒత్తిళ్లు తట్టుకొని హిందువులను సంఘటితంగా చేస్తున్న సంస్థ విశ్వహిందూ పరిషత్. "హిందువునని గర్వించు -హిందువుగా జీవించు" అంటూ ప్రపంచంలోని హిందువులను ఏకంచేస్తోంది. నీతి, నిజాయితీతో జీవించాలని "ధర్మో రక్షతి రక్షితః" అంటూ ముందుకు సాగుతోంది.

ప్రపంచంలోని ప్రతి హిందువుకు అండగా ఉండేందుకు కార్యక్రమాలు రూపకల్పన చేస్తూ ధైర్యంగా నిలబడుతోంది. ఒక విధంగా చెప్పాలంటే హిందువులందరికీ విశ్వహిందూ పరిషత్ వెన్నెముక లాంటిది. హిందువులు దైవంగా భావించి పూజించే గోమాత రక్షణ విషయంలో వెన్నుచూపని ధర్మపోరాటం సాగిస్తోంది. ముక్కోటి దేవతలకు నిలయంగా భావించి ఆరాధిస్తున్న ఆవుల రక్షణకు ప్రాణాలను సైతం లెక్కచేయక సమర శంఖం పూరిస్తోంది విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం.

కులాలు.. ప్రాంతాలు.. ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఆసరగా చేసుకుని హిందువులను మతం మారుస్తున్న మాఫియాను అడ్డుకొని హిందూ రక్షణ చేస్తోంది. తెలిసీ తెలియక మతం మారిన వారిని తిరిగి స్వధర్మంలోకి తీసుకువచ్చేందుకు "సంస్కృతి దీక్ష యజ్ఞం" (ఘర్ వాపసి) నిర్విరామంగా కొనసాగిస్తోంది.

"హైందవ సోదరా సర్వే – న హిందూ పతితో భవేత్! మమ దీక్షా హిందూ రక్షా- మమ మంత్రః సమనతా" హిందువులందరూ సహోదరులే. హిందుత్వంలో అంటరానితనానికి ఆస్కారం లేదు. హిందూ రక్షనే మా దీక్ష .అంటరానితన నిర్మూలనే మా లక్ష్యం అంటూ.. సామాజిక సమరసతకు విశ్వహిందూ పరిషత్ పెద్దపీట వేస్తోంది. అన్ని కులాలు, అన్ని వర్గాలను ఆదరించి అక్కున చేర్చుకుంటోంది.

ప్రతి వ్యక్తిలో దైవచింతన పెంచేందుకు, హిందువులందరినీ సమీకరించి ఆధ్యాత్మికతను పంచేందుకు సత్సంగ్ నిర్వహిస్తోంది. సత్సంగ్ ఆధారంగా సంఘటిత హిందూ సమాజాన్ని తయారు చేస్తోంది విశ్వహిందూ పరిషత్.

వేలం వేసిన పద్ధతుల్లో హిందూ అమ్మాయిలను టార్గెట్ చేసుకొని లవ్ జిహాదుకు పాల్పడుతున్న దుర్మార్గులకు బుద్ధి చెప్పేందుకు బజరంగ్ దళ్ ను తయారుచేసింది.

బ్రాహ్మణ, రెడ్డి, వెలమ, వైశ్య ,బీసీ, ఎస్సీ, ఎస్టీల అమ్మాయిలను కులాల ఆధారంగా రేటు గట్టి "లవ్ జిహాద్"ను ప్రోత్సహిస్తున్న జిహాదీ గాళ్లకు గుణపాఠం చెప్పేందుకు.. హిందూ యువతీయువకులలో చైతన్యం తీసుకువచ్చేందుకు భజరంగ్ దళ్ కృషి అద్వితీయం. హిందూ యువతులకు భారతీయ విలువలు.. సంస్కృతీ సంప్రదాయం పై అవగాహన పెంచేందుకు, కుటుంబ వ్యవస్థ బలోపేతం కోసం "దుర్గా వాహిని" అనే సంస్థకు పురుడు పోసింది.

పవిత్రమైన మందిరాలు, మఠాలను అపవిత్రం చేసేందుకు కుట్రలు పన్నుతున్న హిందూ విరోధులకు సమాధానం చెబుతోంది. మత మందిరాలను సంరక్షిస్తూ..దేవాలయ ప్రాశస్త్యం, పవిత్రను కాపాడుతోంది.





1964 శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) ద్వితీయ సర్ సంఘ్ చాలక్ (సెకండ్ చీఫ్) మాధవ సదాశివ గోల్వాల్కర్ (గురూజీ) గారు ముంబై సమీపంలోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ కు పురుడు పోశారు. నాటి ఆ మహత్తర వేడుకకు దేశంలోని అనేకమంది సాధూ సంతులు హాజరై VHP ఆవశ్యకత ప్రతి హిందువుకు అవసరమని తేల్చి చెప్పారు.

విశ్వహిందూ పరిషత్ (1964-2024) 60 ఏళ్ల షష్టి పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి( VHP ఆవిర్భావ దినోత్సవాన్ని) ఘనంగా నిర్వహిస్తోంది. విశ్వ వ్యాప్తంగా విస్తరించిన విశ్వహిందూ పరిషత్ దాదాపు 60 దేశాలతో పాటు భారత్ లోని గల్లీ..పల్లె.. పట్టణం.. నగరం.. మహానగరాల్లో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహిస్తోంది. గ్రామస్థాయిలో సైతం ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి హిందూ ఐక్యతకు కృషి చేస్తోంది.

రాజకీయ కుట్రల కారణంగా ప్రతినిత్యం హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంది. నిర్విరామ పోరాటంలో అలుపు లేని కార్యకర్తల దళం హిందూ లోకానికి శ్రీరామరక్షగా నిలుస్తోంది. ఆధ్యాత్మికత, కట్టు, బొట్టు, వ్యవహారం, పండుగ, నియమనిష్టలు ఆధారంగా హిందూ పద్ధతులను పరిరక్షిస్తోంది.

ప్రపంచ దేశాలకు జ్ఞానాన్ని, నాగరికతను అందించి దారి చూపిన ధర్మం గురించి ఎంత చెప్పినా ఇంకా మిగిలి ఉంటుంది. కాబట్టి సనాతన ధర్మాన్ని పెకిలించి వేసేందుకు దుష్టశక్తులు కట్టకట్టుకొని తీవ్రమైన దాడులు నిర్వహిస్తున్నాయి. వాటన్నింటినీ తిప్పి కొట్టి హైందవ పునర్ వైభవం కోసం విశేషంగా కృషి చేసేందుకు జాగృతం చేస్తోంది విశ్వహిందూ పరిషత్. లక్షల ఏళ్లు గా వస్తున్న గొప్ప హైందవ పరంపరను దిశ దశలా విస్తరించేందుకు ప్రతి హిందువును సంఘటితం చేసి ధర్మరక్షణకు బద్దులను చేస్తోంది.

ప్రపంచంలోనే అన్ని హిందూ సంస్థలకు విశ్వహిందూ పరిషత్ మార్గదర్శక నిలుస్తోంది. తన మన ధన పూర్వకంగా సర్వం త్యాగం చేసి పనిచేసే కోట్లాదిమంది సైన్యం విశ్వహిందూ పరిషత్‌లో సభ్యులుగా ఉండటం విశేషం. వేలాదిమంది కార్యకర్తలు జీవితాన్ని త్యాగం చేసి ధర్మకార్యంలో పూర్తి సమయం వెచ్చింది పనిచేస్తుండటం ఆదర్శనీయం.

కార్యకర్తల కృషి కారణంగా దేశంలో 80 వేలకు పైగా కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి పల్లె, తండా, గ్రామ సీమల్లో సైతం విశ్వహిందూ పరిషత్ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు అహోరాత్రులు శ్రమిస్తూ ఉండటం విశేషం. ముఖ్యంగా మాత, భూమాత, గోమాత , గంగా మాత, పవిత్ర గ్రంథాలు (భగవద్గీత రామాయణం) పరిరక్షణ కోసం తపిస్తూ.. లోక కల్యాణం కోసం పని చేస్తోంది విశ్వహిందూ పరిషత్.


(విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి (60 ఏళ్ల) వేడుకల సందర్భంగా ప్రత్యేక వ్యాసం. (శ్రీ కృష్ణ జన్మాష్టమి.. అదే రోజు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం)

- పగుడాకుల బాలస్వామి
ప్రచార ప్రసార ప్రముఖ్
విశ్వహిందూ పరిషత్, తెలంగాణ రాష్ట్రం
9912975753, 9182674010

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 27, ఆగస్టు 2024

# లడఖ్‌లో కొత్తగా ఐదు కొత్త జిల్లాలు

- జన్స్కార్, డ్రాస్, షామ్, నుబ్రా, చాంగ్తాంగ్ జిల్లాల ఏర్పాటు
- అమిత్ షా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, మహానాడు:**
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని హెూం మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు తెలిపారు. వాటిని జన్స్కార్, డ్రాస్, షామ్, నుబ్రా, చాంగ్తాంగ్ జిల్లాలుగా తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరి ఇంటివద్దకు చేకూరేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అమిత్ షా ట్వీట్ చేశారు.

అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లడఖ్‌ను నిర్మించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత ఈ నిర్ణయానికి కారణమని షా తన ట్వీట్‌లో వెల్లడించారు. లడఖ్ ప్రజలకు సమృద్ధిగా అవకాశాలను కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కాగా లడఖ్‌లో ప్రస్తుతం రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. అవి లేహ్, కార్గిల్.. తాజాగా మరో ఐదు జిల్లాల ఏర్పాటుతో మొత్తం ఏడు కానున్నాయి. త్వరలో జమ్మూ కశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అమిత్ షా ప్రకటన చర్చనీయాంశంగా మారింది.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ, మహానాడు:**
దేవాలయాల అభివృద్ధికి, బ్రాహ్మణ సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన దేవాదాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల పటిష్ఠత కోసం తాము అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పక అమలు చేయడంతోపాటు బ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పండుగలు, ముఖ్య దినాల్లో భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం. దేవాలయాల ఆస్తులు పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భగవంతుని సేవలో తరించే అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వంలో వ్యవస్థలపై దాడులతో పాటు సనాతనధర్మంపై దాడి జరిగిందని తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో జరిగే సమీక్షా సమావేశంలో చర్చించాల్సిన అంశాలు, పార్టీ మేనిఫెస్టో అమలుపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల అమలు, వాటి స్థితిపై సమీక్షించటం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, బ్రాహ్మణ సాధికార కమిటి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ పాల్గొన్నారు.


## గ్రామ సభలతో పంచాయతీల అభివృద్ధి

- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

**గుంటూరు, మహానాడు:**
రాష్ట్రంలో ఒకే రోజు అన్ని పంచాయతీల్లో గ్రామసభల నిర్వహణతో భారత దేశ చరిత్రలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చరిత్ర సృష్టించారని, ఈ సభలతో పంచాయతీలు అభివృద్ధి బాటలో నడుస్తాయని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గుంటూరు జనసేన జిల్లా పార్టీ కార్యాలయంలో వారు సోమవారం మీడియాతో మాట్లాడారు. పంచాయతీ నిర్వహణకు గత ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం చేసిందని గుర్తు చేశారు... పవన్ కల్యాణ్ రెవెన్యూ, గ్రామాభివృద్ధి అనే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు... సెప్టెంబర్2వ తారీకున పవన్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.. కూటమి ప్రభుత్వం విజయం సాధించిన తర్వాత పార్టీల కతీతంగా అభివృద్ధి కోసం మెరుగులు దిద్దుతున్నారు....

రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యాలయలలో గ్రామసభలు నిర్వహించారు. వైసీపీ అధినేత కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను దుర్వినియోగం చేసి గ్రామాభివృద్ధి ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.. అమ్మఒడి అని వైసీపీ ప్రజాధనం మూటలు కట్టుకొని మాయమైంది. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడానికి పవన్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు... కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతాలకూ వచ్చే నిధుల ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చని గుర్తు చేశారు... అన్నా కాంటీన్లు పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు చూస్తే సిగ్గుపడాల్సిన విషయమన్నారు...

పేదల కడుపు నింపడానికి అన్న కాంటీన్లు పెడితే అంబటి అక్కసుతో మాట్లాడటానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు... వైసీపీ నేతలు చేతనైతే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీరు కూడా పేదలకు భోజనం అందించాలని సవాల్ విసిరారు... దోచుకున్న కోట్లాది రూపాయల పేదల సొమ్ముతో అన్నదానం చేయాలని డిమాండ్ చేశారు.



కృష్ణాష్టమి సందర్భంగా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్



## తణుకు అన్న క్యాంటీన్‌పై మంత్రి నారాయణ ఆరా!

- లోపం లేదన్న అధికారులు, హరే కృష్ణ మూవ్ మెంట్

**అమరావతి, మహానాడు:**
తణుకు అన్న క్యాంటీన్ లో శుభ్రత పాటించడం లేదని వచ్చిన వార్తలపై మంత్రి పొంగూరు నారాయణ ఆరా తీశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలివి. తణుకు మున్సిపాలిటీ అధికారులు, హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రతినిధులను వివరాలు అడిగి తీసుకున్నారు. భోజనాలకు ఉపయోగించే ప్లేట్ లను మురికి నీటిలో కడుగుతున్నారనేది పూర్తిగా అవాస్తవం అని చెప్పిన అధికారులు... భోజనం తినేసిన తర్వాత వాష్ బేసిన్ లో పెట్టిన ప్లేట్లను బయటకు తీస్తున్న సమయంలో వీడియో తీసి తప్పుడు ప్రచారం... ఒకేసారి ఎక్కువ మంది రావడం తో ప్లేట్లను డస్ట్ బిన్ కు బదులు వాష్ బేసిన్ లో పెట్టినట్టు తెలిపిన అధికారులు...
అన్న క్యాంటీన్ లలో ఉపయోగించే ప్లేట్లు కడిగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని వెల్లడించిన హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రతినిధులు...
సబ్బు ఉపయోగించి పరిశుభ్రమైన వేడి నీటితో ప్లేట్లను శుభ్రం చేస్తున్నట్లు వెల్లడి... సోషల్ మీడియా లో సర్క్యులేట్ అవుతున్న వీడియో వాస్తవం కాదని స్పష్టం చేసిన అధికారులు..

## ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగనీయొద్దు

- ముఖ్యమంత్రి రేవంత్‌ని కోరిన నేతలు

**హైదరాబాద్, మహానాడు:**
ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాల సామాజికవర్గం ప్రజాప్రతినిధులు, మాల మహానాడు



నేతలు కోరారు. ఈ మేరకు వారు సచివాలయంలో సీఎంను సోమవారం కలిసి, వినతి పత్రాన్ని ఇచ్చారు. కమిటీని నియమించి ఆ రిపోర్ట్ ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో భేటీ అయిన వారిలో ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, మట్టా రాగమయి, వంశీకృష్ణ, నాగరాజు, మాల మహానాడు నేతలు చెన్నయ్య, తదితరులు ఉన్నారు.

## కోటప్పకొండను మరింతగా అభివృద్ధి చేస్తా...

- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**
కోటప్పకొండ క్షేత్రాన్ని దేశ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటానని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు కోటప్పకొండపైనున్న త్రికోటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం కోటప్పకొండ పై చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి జమిందారు రామకృష్ణతో చర్చించారు. కోటప్పకొండపై స్వామి వారి



దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని ఈవోకు సూచించారు. దేశం మెచ్చే స్థాయిలో కోటప్పకొండను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

గత ఐదేళ్ల పాలనలో కోటప్పకొండ అభివృద్ధి లేక నిర్లక్ష్యానికి గురైందని, కనీస సదుపాయాల కల్పనలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శించారన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు సాగుతామని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, కడియం కోటి సుబ్బారావు, వసంత ఎలమంద, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత ఆశయాలు, విలువలు గల పార్టీ బీజేపీ

- పార్టీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్రకుమార్

**గుంటూరు, మహానాడు:**
సిద్ధాంత ప్రాతిపదికన సభ్యత్వ నమోదు చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అని, సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థాయి కల్పించిన ఉన్నత ఆశయాలు విలువలు కలిగిన ఏకైక పార్టీగా బీజేపీ ప్రసిద్ధి చెందిందని పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్రకుమార్ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండలంలోని అరండల్ పేటలోని రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్ నివాస ప్రాంగణంలో సోమవారం జరిగింది. మండల అధ్యక్షుడు పెమ్మరాజు సుధాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వనమా నరేంద్రకుమార్ విచ్చేసి, మాట్లాడారు.

సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదును మూడు విధాలుగా చేసుకోవచ్చని మొదటి విధానం మిస్డ్ కాల్, రెండో విధానం నమో యాప్, మూడో విధానం క్యూ ఆర్ కోడ్ ల ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు సభ్యత్వ నమోదుకు మిస్డ్ కాల్ నెంబర్ గా 8800002024 ను కేంద్ర పార్టీ కేటాయించిందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మండల సభ్యత్వ నమోదు ప్రముఖ్ పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య, సహ ప్రముఖ్ లు మండలపు సురేష్ చౌదరి, పద్మనాభుని రమాదేవి క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు.

సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పశ్చిమ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ చెరుకూరి తిరుపతిరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు బండ్లమూడి సుగుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల అశోక్ నాగసాయి, కార్యదర్శులు వక్కలగడ్డ తిరుమలరావు, పార్టీ సీనియర్ నాయకులు బజరంగ్ రామకృష్ణ, మాజేటి మనోహర్, కేసనపల్లి శ్రీరామ్, కేసన్ శెట్టి చంద్రశేఖర్, శేషసాయి, జితేంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పందిరికి అనుమతి తీసుకోండి

- ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు, మహానాడు:** నాయక చవితి పండుగ సందర్భంగా పందిరి/ మండపాలు ఏర్పాటు చేసుకునే భక్తులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ వివరాలు పాటించాలని కోరారు. వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు జత చేయాలి.



ప్రైవేట్ లేదా పంచాయతీ/ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా ఆ ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తీసుకొని వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/మండపాలు వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకుంటూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించాలి.

భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదు. ఊరేగింపు సమయంలో బాణసంచా పేల్చడం చేయరాదు. పందిళ్ళ వద్ద, ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా బాధ్యత వహించాలి. నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం, నిమజ్జనానికి కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గం లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలెను. నిమజ్జనానికి వెళ్లే వాహనం పై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేదా మైనర్ లు ఉండరాదు. వెలుతురు ఉండగానే నిమజ్జన ప్రదేశానికి వెళ్ళాలి.

ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కొరకు తగినంత మందిని ఆ ఏరియా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనానికి చిన్న పిల్లలను, మద్యం సేవించిన వారిని తీసుకెళ్లకండి. శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని నిబంధనలు పాటించేలా వినాయక విగ్రహా కమిటీ బాధ్యతా తీసుకోవాలని ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 27, ఆగస్టు 2024

## సహజ సిద్ధ ప్రకృతి రమణీయత..

# పిచ్చుకలంక సొంతం

- రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించేలా టూరిజం అభివృద్ధి
- అభివృద్ధిపై ఒబెరాయ్ ప్రతినిధులతో చర్చించిన మంత్రి కందుల దుర్గేష్

**ఆత్రేయపురం, మహానాడు:**

సహజ సిద్ధ ప్రకృతి రమణీయత గల ప్రాంతంగా విరాజిల్లుతున్న పిచ్చుకలంక లో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఒబెరాయ్ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యాటక రంగ అంశాలపై సమీక్షించడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల





దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం పిచ్చుకలంక గ్రామంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఒబెరాయ్ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం విజయవాడలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోను, పర్యాటక శాఖ మంత్రిగా నాతోనూ వారు పిచ్చుకలంక పర్యాటక అభివృద్ధిపై చర్చించినట్టు పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు ఇప్పటికే గండికోట, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో విల్లాస్ స్థాయిలో రిసార్ట్స్ నిర్మించి పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని అంగీకరించారన్నారు. ఆ సందర్భంలో రాజమండ్రి వద్ద పిచ్చుకలంక గ్రామంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రకృతి సంపద ఉందని ఈ ప్రాంతాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని వారికి చెప్పామని, ఆ మేరకు ప్రతినిధి బృందం నేడు పిచ్చుకల్లంక ను సందర్శించిందన్నారు.

పిచ్చుకల్లంక పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చి చౌదరి, బండారు సత్యానందం, కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారన్నారు. ఈ ప్రాంతంలో పెద్దస్థాయిలో రిసార్ట్స్ నిర్మించి టూరిజాన్ని అభివృద్ధి చేస్తే ఉభయ గోదావరి జిల్లాలోని దేవాలయాలకు రద్దీ పెరుగుతుందన్నారు.

మారేడుమిల్లి వంటి ప్రాంతంలో పర్యావరణానికి హితమైన ఇకో టూరిజం, రాజమహేంద్రవరంలో గోదావరి తీరం, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేరళ ను తలపించే విధంగా ప్రకృతి అందాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. కడియం నర్సరీ ఆసియాలోనే ద్వితీయ స్థానాన్ని ఏర్పరచుకుందని, దాన్ని అభివృద్ధి చేసే దిశగా కెనాల్ బోట్ షికార్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఒబెరాయ్ సంస్థ కు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతంలో ఉత్తర వైపుగా ఉన్న 56 ఎకరాలు స్థలాన్ని పర్యా టకంగా అభివృద్ధికి ఎంపిక చేశామన్నారు. అధికారులు గ్రూప్ సభ్యులు కోరిన సమాచారాన్ని సంపూర్ణంగా విపులంగా వివరిస్తూ రాతపతులను సమర్పించారన్నారు. అదే విధంగా ఛాయాచిత్ర ప్రదర్శన మ్యాపులు ద్వారా సభ్యులకు ఈ ప్రాంత భౌగోళిక స్థితిగతులు, వరద సమయాలలో ఏ స్థాయిలో వరద ప్రవహిస్తుందన్న అంశాలపై కూడా అవగాహన కల్పించామని తెలిపారు. స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యానంద రావు మాట్లాడుతూ పిచ్చుక లంక ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు గ్రూప్ సభ్యులు క్షేత్ర పరిశీలనకురావడం అభినందనీయమన్నారు. ఔషధ మొక్కలు పెంపకానికి ఈ ప్రాంతం ఎంతో అనువై నదని అదేవిధంగా ఆహ్లాదకర వాతావరణంలో బోటి షికారుకు అనువుగా ఉంటుందన్నారు. శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చ య్య చౌదరి మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధి వల్ల స్థానికంగా ఉన్న యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయన్నారు. పిచ్చుకలంక సుందరమైన ప్రాంత మని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం, ఓబరాయి గ్రూపు వైస్ చైర్మన్ ఆర్ శంకర్, నవీన్ గోస్వామి తినేజ,పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకుడు వి.స్వామి నాయుడు, జిల్లా పర్యాటక అభివృద్ధికారి పి.వెంకటాచలం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీఎస్‌వీవీ సత్యనారాయణ, స్థానిక నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# 15 రోజుల్లోగా నియామకాలు పూర్తి చేస్తాం

- డీఎస్సీ 2008 బాధితులకు సీఎం కార్యాలయం హామీ
- సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి తరలివచ్చిన బాధితులు
- సీఎం వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డితో చర్చలు

**హైదరాబాద్,మహానాడు:**

ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు తమకు ఉద్యోగాలు ఇవ్వాలని 2008 డీఎస్సీ బాధితులు సోమవారం జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి తరలివచ్చారు. డీఎస్సీ-2008 సాధన సమితి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 200 మందికిపైగా అభ్యర్థులు సీఎం ఇంటివద్దకు వచ్చారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఆరుగురిని సీఎం నివాసంలోకి పంపించారు. సీఎం వ్యక్తిగత కార్యదర్శి జైపాల్ రెడ్డి వారితో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ,డీఎస్సీ 2008 బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు ఈ ఏడాది మార్చి 14వ తేదీన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో డీఎస్సీ 2008 బాధితులకు ఏపీ తరహాలో ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నదన్నారు.

విధివిధానాల ఖరారు బాధ్యతను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలోని క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగించిందని చెప్పారు. ఇప్పటికి ఆరు నెలలు గడుస్తున్నా ఇంకా తమకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.

ఈ నెల 27వ తేదీనాటికి (మంగళవారం) నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని, చివరి అవకాశం ఇవ్వాలని తెలం గాణ అడ్వకేట్ జనరల్ హైకోర్టు ధర్మాసనానికి తెలిపారన్నారు.

ఈ గడువు మంగళవారంతో ముగుస్తున్నదని చెప్పారు. 15 సంవత్సరాల తమ ఎదురుచూపులకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తెరదించిందని తమకు ఉద్యోగాలు కూడా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాధితుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం ముఖ్య మంత్రి కార్యాలయ అధికారులు విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో మాట్లాడి వివరాలను సేకరించారు. సంబంధిత ఇతర అధికారులతోనూ చర్చలు జరిపారు.

రాబోయే వారం రోజుల్లో క్యాబినెట్ సబ్ కమిటీ నుంచి నివేదిక తీసుకొని, 15 రోజుల్లో డీఎస్సీ 2008 బాధితుల నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం కార్యాలయ అధికారులు హామీ ఇచ్చినట్టు డీఎస్సీ -2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభావాట్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

కార్యక్రమంలో సాధన సమితి ఉపాదక్షుడు భాస్కర్, ప్రతి నిధులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ చావ్లా, ప్రమీల, ప్రశాంతి, లావుడ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో సునీతకు ఏమైంది?

- సునీతా విలియమ్స్‌కు 'స్పేస్ ఎనీమియా' ముప్పు
- స్టార్‌లైనర్ ప్రొపల్షన్ వ్యవస్థలో తీవ్ర సమస్యలు
- ఎక్కువ రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉంటే అనారోగ్య సమస్యలు
- వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు అక్కడే

(వాసు)



అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్‌మోర్ భూమికి తిరిగివచ్చేందుకు వచ్చే ఏడాది వరకు ఆగాల్సి వచ్చింది. జూన్ 5న వీరిని తీసుకెళ్లిన స్టార్‌లైనర్ ప్రొపల్షన్ వ్యవస్థలో తీవ్ర సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా వెల్లడించిన విషయం విదితమే.

ఈ నేపథ్యంలో ఎక్కువ రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉంటే అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె స్పేస్ ఎనీమియా బారిన పడే ముప్పు ఉంది.

అసలు ఏంటా సమస్య?

అంతరిక్షంలో ఉన్న సమయంలో వ్యోమగాముల్లో ఎర్రరక్తకణాలు క్షీణించే స్థితినే స్పేస్ ఎనీమియా అంటారు. 'మైక్రో-గ్రావిటీ'కి ఎక్కువ కాలం గురైనప్పుడు ఎర్రరక్తకణాల ఉత్పత్తితో పోలిస్తే అవి క్షీణించే రేటు వేగంగా ఉంటుంది. భూమిపై మనిషి శరీరంలో ఒక సెకనుకు రెండు మిలియన్ల రక్తకణాల ఉత్పత్తి, క్షీణత జరుగుతుంది. ఆరు నెలల అంతరిక్ష మిషన్లలో భాగంగా.. ఆ క్షీణత సంఖ్య సెకనుకు 3 మిలియన్ల వరకు ఉంటుందని ఓ అధ్యయనం పేర్కొంది. ఆ అధ్యయనం వివరాలు నేచర్ మెడిసిన్‌లో ప్రచురితమయ్యాయి.

ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే ఈ స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది.

మిషన్‌లో భాగంగా స్పేస్‌లో ఉన్నంతకాలం ఎర్ర రక్తకణాలు తగ్గుతూనే ఉంటాయని, ఈ పరిస్థితి హిమోలిసిస్ అంటారని అధ్యయనకర్తలు తెలిపారు. వ్యోమగాములు భూమిపైకి తిరిగివచ్చిన తర్వాత కూడా ఈ పరిస్థితి కొనసాగుతుందని వెల్లడించారు. అయితే ఈ క్షీణతను ఎదుర్కొనేందుకు అధికంగా పోషకాహారం తీసుకోవాల్సి రావొచ్చని, ఈ పరిస్థితి వారి ఆరోగ్యంపై శాశ్వత ప్రభావం చూపొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారం లోగా వ్యోమగాములు భూమిపైకి తిరిగిరావాల్సి ఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది.

అప్పటి నుంచి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరిగాయి. అవి విఫలం కావడంతో ఆమె వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు అక్కడే ఉండనున్నారు. సునీతా, విల్‌మోర్‌లు స్పేస్ స్టేషన్‌లో ఉండి మరిన్ని పరిశోధనలు, నిర్వహణ, సిస్టమ్ టెస్టింగ్ చేయనున్నారు. దాంతో నెలలపాటు అక్కడే ఉండనున్న సునీత స్పేస్ ఎనీమియాతో పాటు ఎముకలు సాంద్రతను కోల్పోయే ప్రమాదం, దృష్టిలో మార్పులు ఎదుర్కొనే ముప్పు ఉందని వైద్య నిపుణులు వెల్లడించారు.

# అంగన్వాడీల నుంచి యూనివర్సిటీల వరకు ప్రత్యేక దృష్టి సారించాం

- గతంలో ఏ ప్రభుత్వము ఆలోచించని రీతిలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆలోచిస్తుంది
- ఈ రాష్ట్ర యువత దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తుంది
- యువతను ప్రోత్సహించేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్న సింగరేణి అధికార బృందాన్ని అభినందిస్తున్నాను
- యూనివర్సిటీ విద్య పరిశ్రమలకు ఉపయోగపడేలా స్కిల్ యూనివర్సిటీ
- యూపీఎస్సీ మెయిన్స్‌కి ఎంపికైన వారికి సింగరేణి తరపున ప్రోత్సాహకంగా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,మహానాడు:**



యూపీఎస్సీ ప్రిలిమ్స్ పాసై మెయిన్స్ ప్రిపేర్ అవుతున్న మిమ్మల్ని అభినందించేందుకు మీకు ఆర్థిక ప్రోత్సాహకాలని అందించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాము.

ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని మేధో సంపత్తిని పెద్ద ఎత్తున ప్రోత్సహించి, ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఉపయోగపడేలా కార్యక్రమాలను మన ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుంది. గతంలో ఈ రాష్ట్రాన్ని పాలించిన వారెవరు ఆలోచించని విధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గం మొత్తం ఆలోచన చేస్తోంది.

మన రాష్ట్రం నుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెయిన్స్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు.. అందులో ఉత్తీర్ణులై ఈ రాష్ట్రానికి ఈ దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ నేపథ్యంలో వారికున్న కొద్దిపాటి ఆర్థిక ఇబ్బందులునైన తొలగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాము.

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి యూపీఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహ కారాన్ని అందించే ఈ కార్యక్రమాన్ని చేపట్టాము.ఈ కార్య క్రమానికి సంబంధించి రాష్ట్ర ఎనర్జీ శాఖను, సింగరేణి కాలారీస్ సంస్థను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

ఈ కార్యక్రమం రాష్ట్రంలో విద్యావ్యాప్తితో పాటు, రాష్ట్రా నికి కూడా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని భావిస్తున్నాము. ప్రిలిమ్స్‌లో ఎంపికై ఇక్కడున్న వారంతా మెయిన్స్‌కి ఆ పైన ఇంటర్వ్యూలకి హాజరై, సివిల్ సర్వీసెస్ కి ఎంపిక అవ్వాలని కోరుకుంటున్నాను. మీరంతా రాష్ట్రంలోనూ, లేదా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ సేవలు అందిస్తు న్నప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంపై మీరు ప్రత్యేకమైన ఆలోచన చేస్తారని నేను నమ్ముతున్నాను.

చరిత్రలో తొలిసారి విద్యకు సంబంధించిన అనేక అంశాలపై ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో ఎవరు ఆలోచన చేయని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు ఏర్పాటు దిశగా ముందుకు వెళుతుంది.

అందులో భాగంగా తొలి ఏడాదే ఐదు వేల కోట్ల రూపాయలతో రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ఖర్చు చేస్తుంది.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ కు కేవలం ఏడాదికి రూ. మూడు కోట్లు మాత్రమే మౌలిక వసతుల కల్పన కోసం ఖర్చు చేసింది. ఈ సంవత్సరం మేము మూడు కోట్ల రూపాయలను నుంచి రూ.5 వేల కోట్లకు మా ప్రభుత్వం పెంచింది.ఈ కేటాయింపులే మా ప్రభుత్వ ప్రాముఖ్యతను స్పష్టం చేస్తుంది

అంగన్వాడీలు, హైయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీల వరకు మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. యూని వర్సిటీలో ఉన్న సిలబస్, పరిశ్రమల అవసరాలకు సంబంధం ఉండడం లేదు. అంతేకాక గ్లోబలైజేషన్ జరుగుతున్న ఈ పరిస్థితుల్లో.. పరిశ్రమలకు అవసరమైన సిలబస్ ను తయారు చేసే పనిలో భాగంగా చరిత్రలో తొలిసారిగా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.


ఈ స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు సంబంధించిన గొప్ప వారిని భాగస్వాములుగా చేస్తూ.. ఆనంద్ మహేంద్రా ను చైర్మన్ గా నియమిస్తూ.. వారు రూపొందించిన సిలబస్ ని బోధించి విద్యార్థులను సాంకేతిక నైపుణ్యపరంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది. రాష్ట్రంలోని దాదాపు 63 ఐటిఐ కళా శాలలు మూసివేత దిశలో ఉన్నాయి వాటికి కొత్త జవసత్వాలు కల్పించేలా అడ్వాన్స్ స్కిల్ సెంటర్లుగా అప్డేట్ చేస్తున్నాం. దేశంలో ప్రఖ్యాతిగాంచిన టాటా కమ ఇతర ముఖ్యమైన పరిశ్రమలను ఇందులో భాగస్వాములుగా చేస్తూ ఐటిఐలను స్కిల్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నాం.

రాష్ట్రంలో ఉన్న మానవవనరులను పెద్ద ఎత్తున ప్రోత్స హించి.. తద్వారా ఈ రాష్ట్ర అభివృద్ధికి దేశాభివృద్ధికి దోహదం చేసేలా కార్యక్రమాలను రూపొందించి ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి

- కానీ.. ఆ స్కూల్ కూల్చకండి
- మాపై కక్ష కట్టి, మా విద్యా సంస్థలకు నోటీసులు
- విద్యాలయాల జోలి కొస్తే అక్కడి విద్యార్థులే చూసుకుంటారు
- మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ






**హైదరాబాద్,మహానాడు:**



40 వేల మందికి విద్యని ఉచితంగా అందిస్తున్నాం. నోటీ సులు ఇచ్చి భయ పెడుతున్నారు. ఒక్క భవనం కూల్చితే దాని కంటే ఎత్తైన భవనాలు నిర్మిస్తాం. మా విద్యాలయాల జోలి కొస్తే అక్కడి విద్యార్థులే చూసుకుంటారు. కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి.. కానీ, ఆ స్కూల్ కూల్చకండి.

పేదలకు ఉచిత విద్యను అందించేందుకు 12 బిల్డింగ్ లు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపి స్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. కానీ, ఆ స్కూల్ కూల్చకండి.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 27, ఆగస్టు 2024



### వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల చేరువలో

## చియాన్ విక్రమ్ "తంగలాన్"

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా "తంగలాన్" ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్ లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా "తంగలాన్" సినిమా సెకండ్ వీక్ లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హోల్డ్ తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్క్ కు రీచ్ కానుంది. ఈ నెల 30న నార్త్ లో "తంగలాన్" రిలీజ్ కు రెడీ అవుతోంది.రెండో వారంలో "తంగలాన్" సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. "తంగలాన్" చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా..నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు.




### బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు సినీ ఇండస్ట్రీ తరఫున ఆహ్వానించిన తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్, మరియు కె.ఎల్. నారాయణ, అలంకార్ ప్రసాద్, నిర్మాత జెమినీ కిరణ్ , నిర్మాత ,డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, శ్రీ రాజా యాదవ్. నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్‌గా సెలబ్రేషన్స్‌ని ప్లాన్ చేశారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని సినీ ఇండస్ట్రీ తరఫున ఆహ్వానించిన తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్. అదేవిధంగా ఇండస్ట్రీ సమస్యలను, విశేషాలను అడిగి తెలుసుకున్నారు.





## సుందరకాండ పెక్యులర్ లవ్ స్టోరీ: నారా రోహిత్



హీరో నారా రోహిత్ ల్యాండ్‌మార్క్ 20వ మూవీ 'సుందరకాండ'. డెబ్యూటెంట్ వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్ పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్‌ని లాంచ్ మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు.

నారా రోహిత్ ఇందులో సిద్ధార్థ్ అనే సింగిల్ మ్యాన్ పాత్రలో కనిపించారు. తను మ్యారేజ్ ఏజ్ దాటినప్పటికీ, ఐదు క్యాలిటీస్ కలిగి ఉన్న పార్ట్నర్ కోసం సెర్చ్ చేయడం, తన మ్యాచస్ కోసం పేరెంట్స్ కూడా విసిగిపోవడం టీజర్ లో హిలేరియస్ గా అనిపించింది. క్యారెక్టరైజేషన్, కామిక్ టైమింగ్‌తో హ్యూమర్ అందించే నారా రోహిత్‌కి ఈ క్యారెక్టర్ టైలర్ మేడ్‌గా కనిపిస్తుంది. అతని జోడిగా వృతి వాఘని ఆకట్టుకుంది. శ్రీ దేవి విజయ్ కుమార్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు, నరేష్ విజయ కృష్ణ రోహిత్ తండ్రి పాత్రలో ఆకట్టుకున్నారు. వాసుకి ఆనంద్ మరో కీలక పాత్రలో కనిపించారు.



## 'ఉరుకు పటేల' ట్రైలర్ విడుదల

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచెర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, 'పట్నం పిల్లా..' .. 'ఓరి మాయలోడా..' సాంగ్‌లకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో సోమవారం ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

ట్రైలర్‌ను గమనిస్తే.. హీరోకి పెళ్లి వయసు వచ్చినా పెళ్లి కావటం లేదని బాధ ఎక్కువ అవుతుంటుంది. అందుకు కారణం.. తనేమీ చదువుకోడు.. కానీ బాగా చదువుకున్న పిల్లనే పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. అతని ఆశలకు తగ్గట్టే మన అందమైన హీరోయిన్ అతన్ని ప్రేమిస్తుంది. చాలా మంది చదువుకున్న అమ్మాయిలకు నచ్చని హీరోని హీరోయిన్ మాత్రం ఎందుకు ప్రేమించిందా! అనేది చాలా మందిలో ఉండే ప్రశ్న.

## 'కన్నప్ప' నుంచి అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోంది. ఇప్పటికే కన్నప్ప మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఇక ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

ఈ క్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం నాడు స్పెషల్ కారెక్టర్‌ను పోషించిన మంచు వారి మూడో తరం నుంచి అవ్రామ్ భక్త మంచు లుక్‌ను రిలీజ్ చేశారు. విష్ణు మంచు తనయుడు అవ్రామ్ భక్త మంచు కన్నప్ప సినిమాతో తెరపైకి ఎంట్రీ ఇస్తున్నారు. కన్నప్పలో అవ్రామ్ కారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను డా.మంచు మోహన్ బాబు రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అవ్రామ్ ఎంతో పవర్ ఫుల్‌గా కనిపిస్తున్నారు. పోస్టర్ బ్యాక్ గ్రౌండ్‌లో కాళీ మాత విగ్రహం డిజైన్ కూడా అదిరిపోయింది. తిన్నడు బాల్యానికి సంబంధించిన లుక్‌లో అవ్రామ్ కనిపించబోతున్నాడు.

## రేవుపై సినీ ప్రముఖుల ప్రశంసలు



వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'రేవు'. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్ పై నిర్మాత డా.మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మించారు. నిర్మాణ సూపర్ విజన్‌గా జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరించారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.ఈ చిత్రం ఆగస్ట్ 23న రిలీజ్ అయి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. సెలెబ్రిటీ షోల్లో సినిమాను వీక్షించిన ప్రముఖులు తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ..'రేవు సినిమా ఇంత బాగుంటుందని నేను అనుకోలేదు. ఇంత మంచి కాన్సెప్ట్‌తో సినిమాను నిర్మించిన మురళీ గారికి థాంక్స్. అందరూ చూడాల్సిన సినిమా. నటీనటులంతా కూడా అద్భుతంగా నటించారు. అందరూ కొత్త వారైనా కూడా ఎంతో సహజంగా నటించారు. టీం అందరికీ కంగ్రాట్స్' అని అన్నారు.

## సెప్టెంబర్ 13న 'కళింగ'



కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు.. ఇప్పుడు కళింగ అంటూ కొత్త కాన్సెప్ట్‌తో హీరోగా, దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించ కునేందుకు వస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి హైప్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీని సెప్టెంబర్ 13న విడుదల చేయబోతు న్నామంటూ ప్రకటిస్తూ ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. హీరో, దర్శ కుడు ధృవ వాయు మాట్లాడుతూ.. లి 'టీజర్, పోస్టర్ వీటితోనే కళింగ మీద హైప్ పెరిగింది. ఆల్రెడీ అన్ని చోట్లా బిజినెస్ అయింది. కంటెంట్ అందరికీ నచ్చడంతో అన్ని చోట్లా డీల్స్ అయిపోయాయి. ఇది కచ్చితంగా రెగ్యులర్ మూవీలా మాత్రం ఉండదు. అన్ని రకాల అంశాలు ఇందులో ఉంటాయి. ఎమోషన్స్, లవ్, కామెడీ, హారర్, థ్రిల్లర్ ఇలా అన్నీ కావాలని పెట్టలేదు. స్క్రిప్ట్‌లో, కంటెంట్‌లో అవన్నీ ఆటోమేటిక్‌గా వచ్చాయి. నేను ఎక్కువగా మాట్లాడే బదులు.. సినిమా మాట్లాడాలి. టీజర్, సాంగ్స్ చూడని వాళ్లంతా టీ-సిరీస్ యూట్యూబ్ చానెల్‌లో చూడండి. కంటెంట్, స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. ఇంత వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో తెలుగులో అయితే రాలేదు. కచ్చితంగా ఈ సినిమాను థియేటర్లో చూసి ఆదరించండి. మా సినిమా సెప్టెంబర్ 13న రాబోతోంది' అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144